


www.tharanam.net

# తరణం

THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**

**మంగళవారం** జనవరి 09,2024
శోభకృతు - దక్షిణాయనం ,హేమంత ఋతువు
మార్గశిరమాసే,కృష్ణపక్షేసూర్యోదయము : :31సూర్యాస్తమయం : 05:39తిథి: త్రయోదశి రా॥ 08:42 వరకు,తదుపరి చతుర్దశి వారము: మంగళ(భౌ)వారంనక్షత్రం: జ్యేష్ఠ రా॥ 08:03 వరకు,తదుపరి మూల యోగం: వృద్ధి రా॥ 11:51 వరకు, తదుపరి ధృవంకరణం: గరజి ఉ॥ 08:58 వరకు, తదుపరి భద్ర శుభ సమయములు : మ॥ 12:00 ౨ మ॥ 01:00
రాహుకాలం: సా॥ 03-00 ౨ సా॥ 04-30యమగండము: ఉ ॥ 09-00 ౨ ప॥ 10-30వర్జ్యం: తె॥ 03:56 ఉ॥ 05:30దుర్ముహూర్తం: ఉ॥ 08-24 ౨ ఉ॥ 09-12 వరకు, పునః రా॥ 10:46 ౨ రా॥ 11:3
సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు
వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 111 వైఎస్ఆర్/కడప మంగళవారం, 09 జనవరి 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 111 YSR/KADAPA Tuesday, 09 January 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

# లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి... 13 నుంచి మోదీ శ్రీకారం

### బిహార్‌లో తొలి బహిరంగ సభ

ఢిల్లీ: జనవరి 08 (తరణం బ్యూరో)సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నాయి. పార్టీలన్నీ అస్త్రశస్త్రాలు సిద్ధం చేసుకుంటున్నాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కదన రంగంలోకి దూకబోతున్నారు.ఈ నెల 13వ తేదీ నుంచి లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి ఆయన శ్రీకారం చుట్టబోతున్నట్లు తెలిసింది. మొట్టమొదటి బహిరంగ సభను బిహార్‌లో నిర్వహించబోతున్నారు. బిహార్‌లోని చంపారన్ జిల్లా బేటియా సిటీలో భారీ బహిరంగ సభలో మోదీ పాల్గొంటారని బీజేపీ వర్గాలు ఆదివారం వెల్లడించాయి.అదేవిధంగా బిహార్‌లో పలు ప్రాజెక్టులకు మోదీ శంకుస్థాపన చేస్తారని తెలిపాయి. బిహార్‌లో మొత్తం 40 లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. అన్ని స్థానాలను గెలుచుకొనేందుకు బీజేపీ వ్యూహాలు రచిస్తోంది. ప్రధాని మోదీతోపాటు కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా బిహార్‌పై ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. జనవరి, ఫిబ్రవరిలో రాష్ట్రవ్యాప్తంగా ర్యాలీలు, బహిరంగ సభలు నిర్వహించడానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. రాష్ట్రంలో బేటియా, బెగుసరాయ్, ఔరంగాబాద్ సభల్లో మోదీ ప్రసంగించనున్నారు. బిహార్‌లో గత లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే 39 స్థానాలు దక్కించుకుంది. కాంగ్రెస్ పార్టీకి ఒకే ఒక్క స్థానం లభించింది. ..ఆ స్ఫూర్తితోనే నేర న్యాయ చట్టాలుజైపూర్: 'పౌరుడు ప్రథమం.. గౌరవం ప్రథమం.. న్యాయం ప్రథమం' స్ఫూర్తితోనే మూడు నేర న్యాయ చట్టాలను తీసుకొచ్చినట్లు మోదీ చెప్పారు. ఆదివారం జైపూర్‌లో డీజీపీలు, ఐజీల 58వ సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ చట్టాలతో దేశ నేర న్యాయ వ్యవస్థలో గుణాత్మక మార్పు



వస్తుందన్నారు. మహిళ భద్రత, వారి హక్కుల పరిరక్షణకు కొత్త చట్టాల్లో పెద్దపీట వేశామన్నారు. "మహిళల భద్రతపై ప్రత్యేకంగా దృష్టి పెట్టండి. వారు ఎక్కడైనా, ఎప్పుడైనా స్వేచ్ఛగా పని చేసుకొనే వాతావరణముండేలా చూడండి" అని సూచించారు. వికసిత భారత్‌లో భాగంగా పోలీసు వ్యవస్థ సైతం ఆధునికత సంతరించుకుని ప్రపంచ స్థాయి రక్షణ దళంగా మారాలన్నారు. అరేబియా సముద్రంలో సముద్రపు దొంగల చెర నుంచి భారత వాణిజ్య నౌకను క్షేమంగా విడిపించిన నావికాదళంపై మోదీ ప్రశంసల వర్షం కురిపించారు. ఆదిత్య ఎల్1 మిషన్ విజయవంతంగా గమ్యాన్ని చేరుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# భారత్‌పై వివాదాస్పద వ్యాఖ్యలు.

### . ముగ్గురు మాల్దీవుల మంత్రులపై వేటు



లక్షద్వీప్ : జనవరి 08 (తరణం బ్యూరో) భారత ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవలి లక్షద్వీప్ పర్యటనపై మాల్దీవుల మంత్రులు వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. వీటిపై భారత్‌తోపాటు అంతర్జాతీయంగానూ తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది.దీంతో దిద్దుబాటు చర్యలకు దిగిన మాల్దీవుల ప్రభుత్వం.. ముగ్గురు మంత్రులపై వేటు వేసింది. సామాజిక మాధ్యమాల్లో వివాదాస్పద పోస్టులు పెట్టిన వారిని పదవి నుంచి తప్పించినట్లు మాల్దీవుల విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. అయితే, ఎవరిపై చర్యలు తీసుకున్నారనేది మాత్రం వెల్లడించలేదు. మాల్దీవుల స్థానిక మీడియా ప్రకారం, మరియం షియునా, మాల్షాతోపాటు మరో మంత్రి హసన్ జిహాన్‌లను మంత్రి పదవుల నుంచి తప్పించినట్లు సమాచారంభారత్‌తోపాటు మోదీని ఉద్దేశిస్తూ మాల్దీవుల్లో అధికార పార్టీ నేతలు వ్యాఖ్యలు చేయడంపై అక్కడి విదేశాంగ శాఖ ఆదివారం ఓ ప్రకటన విడుదల చేసింది. కొందరు నాయకులు చేసిన వ్యాఖ్యలు వ్యక్తిగతమని.. ప్రభుత్వంతో సంబంధం లేదని పేర్కొంది. మంత్రులు అటువంటి వ్యాఖ్యలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించింది. ఇలా ప్రకటించిన కొన్ని గంటల్లోనే ముగ్గురు మంత్రులను తొలగించినట్లు స్థానిక మీడియా వెల్లడించింది.

# బంగ్లా పీఠంపై మళ్లీ హసీనాయే

### ప్రధానిగా వరుసగా నాలుగోసారి ఎన్నిక
### ఆమె పార్టీ అవామీలీగ్‌కు మూడింట రెండొంతుల మెజారిటీ

ఢాకా: జనవరి 08 (తరణం బ్యూరో) బంగ్లాదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో అంతా ఊహించినట్టుగానే పాలక అవామీ లీగ్ నెగ్గింది.ఆదివారం పోలింగ్ జరగ్గా రాత్రికల్లా తొలి దశ ఫలితాలు వెలువడ్డాయి. 300 స్థానాలకు గాను ఇప్పటికే 200 చోట్ల నెగ్గి అవామీ లీగ్ మూడింట రెండొంతుల మెజారిటీ సాధించింది. దాంతో ప్రధానిగా షేక్ హసీనా వరుసగా నాలుగోసారి పగ్గాలు చేపట్టనున్నారు. ప్రధాన ప్రతిపక్షం బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీతో పాటు విపక్షాలన్నీ బహిష్కరించిన ఈ ఎన్నికలపై జనం పెద్దగా ఆసక్తి చూపలేదు.దాంతో కేవలం 40 శాతం ఓటింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం ప్రకటించారు. సాయంత్రం పోలింగ్ ముగియగానే ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు ప్రకటించారు. బంగ్లాదేశ్‌లో 2018 సాధారణ ఎన్నికల్లో 80 శాతానికి పైగా ఓటింగ్ నమోదైంది. ఈసారి అది ఏకంగా సగానికి పడిపోవడం గమనార్హం. మొత్తం 300 నియోజకవర్గాలకు గాను 299 చోట్ల పోలింగ్ నిర్వహించారు. ఒక స్థానంలో అభ్యర్థి మరణించడంతో ఎన్నిక వాయిదా వేశారు. 27 పార్టీల నుంచి 1,500 మందికిపైగా అభ్యర్థులు బరిలో నిలిచారు. 436 మంది స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేశారు. హసీనా 2009 నుంచి అధికారంలో కొనసాగుతున్నారు.భారత్ పొరుగుదేశం కావడం అదృష్టంప్రతిపక్ష బంగ్లాదేశ్ నేషనలిస్టు పార్టీ-జమాత్-ఇ-ఇస్లామీ



కూటమికి ప్రజాస్వామ్యం పట్ల విశ్వాసం లేదని ప్రధాని షేక్ హసీనా విమర్శించారు. ఓటు వేసిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేసే వాతావరణం కల్పించామని చెప్పారు. భారత్ తమకు అత్యంత నమ్మకమైన మిత్రదేశమని చెప్పారు. భారత్ లాంటి దేశం పొరుగున ఉన్నందుకు తాము చాలా అదృష్టవంతులమని స్పష్టం చేశారు. బంగ్లాదేశ్ స్వాతంత్ర్య ఉద్యమానికి భారత్ ఎంతగానో సహకరించిందని చేశారు. 1975 ఆగస్టులో తన తండ్రిని, తల్లిని, ముగ్గురు సోదరులను, ఇతర కుటుంబ సభ్యులను సైనికాధికారులు దారుణంగా హత్య చేశారని పేర్కొన్నారు.

# కేజీ బేసిన్‌లో చమురు ఉత్పత్తి ప్రారంభం

ఢిల్లీ: జనవరి 08 (తరణం బ్యూరో) రాష్ట్రాల ఆధీనంలో ఉండే ప్రభుత్వ రంగ చమురు, గ్యాస్ ఉత్పత్తి సంస్థ ఆయిల్, నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ (ఓఎన్‌జీసీ) డీప్ వాటర్ ప్రాజెక్టులో భాగంగా ఆదివారం చమురు ఉత్పత్తిని ప్రారంభించింది.తూర్పు తీరంలోని కృష్ణా గోదావరి బేసిన్‌లో ప్రధానమైన డీప్వాటర్ ప్రాజెక్ట్ నుంచి చమురు ఉత్పత్తిని ఓఎన్‌జీసీ మొదలుపెట్టింది.అయితే మొదటిసారి బంగాళాఖాతం సముద్ర తీరంలో కష్టతమరైన డీప్ వాటర్ బ్లాక్ నుంచి చమురు ఉత్పత్తిని ప్రారంభించినట్లు కేంద్ర కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ మంత్రి మంత్రి హర్దీప్ సింగ్ పూరి 'ఎక్స్' ట్విటర్‌లో తెలిపారు. దీంతో దేశంలోని ఇంధన ఉత్పత్తి కృష్ణా గోదావరి బేసిన్ ()లని లోతైన సరిహద్దుల నుంచి పెరగటం ప్రారంభమైందని కేంద్ర మంత్రి తెలిపారు.ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా ముందుకు సాగుతోందని తెలిపారు. చమురు ఉత్పత్తి కృష్ణగోదావరి బేసిన్‌లో లోతైన సరిహద్దుల నుంచి పెరగడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. ఉత్పత్తి రోజుకు 45,000 బ్యారెల్స్, 10 మిలియన్ క్యూబిక్ మీటర్ల గ్యాస్‌ను ఉత్పత్తి చేయవచ్చని అంచనా వేస్తున్నారని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ప్రస్తుత జాతీయ చమురు ఉత్పత్తికి 7 శాతం, జాతీయ సహజ వాయువు ఉత్పత్తికి 7 శాతం అదనంగా ఉత్పత్తిని సమకూర్చుతుందని తెలిపారు.

# బీజేపీపై ఉమ్మడి అభ్యర్థి



న్యూఢిల్లీ, జనవరి 08 (తరణం బ్యూరో): బీజేపీని ఈసారి కేంద్రంలో ఎలాగైనా గద్దె దించాలన్న లక్ష్యం దిశగా ప్రతిపక్ష ఇండియా కూటమి ఒక్కో అడుగు వేస్తోంది. కూటమిలోని భాగస్వామ్య పక్షాల మధ్య సీట్ల పంపకాలపై చర్చలు మొదలయ్యాయి. ఢిల్లీ, పంజాబ్‌లలో అధికారంలో ఉన్న ఆప్‌తో కాంగ్రెస్ నేతలు సోమవారం చర్చలు జరిపారు. ఇండియా కూటమిలో 28 పార్టీలు ఉన్నాయి. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి పోటీగా కూటమి నుంచి ఒకే ఉమ్మడి అభ్యర్థిని నిలబెట్టాలని 'ఇండియా' నిర్ణయించింది. ఈ ప్రతిపాదన మేరకే ఆదివారం చర్చలు జరిగాయి. ఢిల్లీలో మొత్తం ఏడు లోక్‌సభ నియోజకవర్గాలు ఉన్నాయి. గత లోక్‌సభ ఎన్నికల్లో అన్నింటినీ బీజేపీ కైవసం చేసుకోగా, ఐదు సీట్లలో కాంగ్రెస్ రెండో స్థానంలో నిలిచింది. కాబట్టి, ఈసారి ఢిల్లీలో తమకు ఐదు స్థానాలనుకేటాయించాల్సిందిగా కాంగ్రెస్ నేతలు ఆప్‌ను కోరారు. అయితే ఆప్ నాలుగు స్థానాలు వదిలిపెట్టేందుకు సుముఖంగా ఉన్నట్లు సమాచారం. ఇక పంజాబ్‌లో ఇరుపార్టీల రాష్ట్ర విభాగాలు పొత్తు వద్దని, ఒంటరిగా బరిలోకి దిగుదామని తమ తమ అధిష్ఠానాలను కోరుతున్నాయి. మరోవైపు 40 లోక్‌సభ సీట్లున్న కీలక రాష్ట్రం బిహార్‌లో కూడా కాంగ్రెస్ తన మిత్రపక్షాలతో చర్చలు ప్రారంభించింది. ఆర్జేడీ, జేడీయూ తాము చెరో 17 స్థానాలకు పోటీ చేస్తామని, కాంగ్రెసకు నాలుగు, మిగిలి రెండు సీట్లను వామపక్షాలకు ఇస్తామని చెప్పాయి. కానీ, కాంగ్రెస్ 8 సీట్లు కోరుతోంది. దీనికి ఆర్జేడీ, జేడీయూ అంగీకరించటం లేదు. ప్రాంతీయ పార్టీలు బలంగా ఉన్న రాష్ట్రాల్లో పట్టువిడుపులతో ఉండాలని కాంగ్రెసకు ఆర్జేడీ, జేడీయూ చెప్పినట్లు సమాచారం.కామ్రేడ్లు, దీదీ.. చెరోదారి కేరళ, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో సీట్ల పంపకం కాంగ్రెసకు ఇబ్బందికరంగా మారే సూచనలు కనిపిస్తున్నాయి. తృణమూల్, సీపీఎం రెండూ ఇండియా కూటమి పక్షాలే అయినప్పటికీ, బెంగాల్‌లో చేతులు కలపటానికి నిరాకరిస్తున్నాయి. ఇక కేరళలో ఉన్న 20 సీట్లలో 19 కాంగ్రెస్ సిటింగ్ స్థానాలే. రాష్ట్రంలో సీపీఎంతో పొత్తు కోసం కొన్ని సిటింగ్ స్థానాలను కాంగ్రెస్ వదులుకుంటుందా అన్నది సందేహమే. ఇటీవల మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎస్పీ అధినేత అఖిలేశ్, కాంగ్రెస మధ్య దూరం పెరిగింది. దీంతో ఎస్పీ కీలక ప్రతిపక్షంగా ఉన్న యూపీలో కాంగ్రెసకు ఎన్ని సీట్లు లభిస్తాయన్నది ఆసక్తి కలిగిస్తోంది. కాగా, ఈ నెలాఖరులోగా మిత్రపక్షాలతో సీట్ల పంపకాల ప్రక్రియను ముగించాలని కాంగ్రెస్ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

# గందరగోళం లేకుండా ఓటరు జాబితా సవరణకు చర్యలు:

### ముకేశ్ కుమార్ మీనా



అమరావతి: జనవరి 08 (తరణం బ్యూరో)ఈ ఏడాది ఓటర్ల తుది జాబితా తయారీలో భాగంగా 2023 డిసెంబర్ 9 వరకు వచ్చిన దరఖాస్తులను పరిష్కరించామని ఏపీ ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో) ముకేశ్ కుమార్ మీనా తెలిపారు.ఆ తర్వాత వచ్చిన దరఖాస్తులను జనవరి 12లోపు పరిష్కరిస్తామని చెప్పారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గందరగోళం లేకుండా ఓటరు జాబితాను సవరించేందుకు కార్యాచరణ చేపట్టామని తెలిపారు.''మృతి చెందిన ఓటర్లు, డూప్లికేట్ కేసులు, ఓటు బదిలీ దరఖాస్తులను ఇంటింటి సర్వే నిర్వహించి పరిష్కరించాం. అన్ని రాజకీయ పార్టీల నుంచి వచ్చిన ఫిర్యాదుల్లో 5,64,819 పేర్లను అనర్హులుగా తేల్చాం. కొన్ని నియోజకవర్గాల్లో భారీ సంఖ్యలో ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేస్తున్నారన్న ఫిర్యాదులు వచ్చాయి. కాకినాడ నగరంలో ఫాం 7 ద్వారా గంపగుత్తగా ఓటర్లను చేరుస్తున్న 13 మంది, గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో దురుద్దేశ పూర్వకంగా దాఖలు చేసిన ఆరుగురిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశాం.చంద్రగిరి నియోజకవర్గంలో ఐపీసీ, ఐటీ చట్టాల కింద కేసులు పెట్టాం. అక్కడ ఉల్లంఘనలకు పాల్పడిన 24 మంది బీఎల్‌వోలపై చర్యలు తీసుకున్నాం. పర్చూరులో 10 ఎఫ్ఐఆర్‌లను నమోదు చేశాం. జీరో డోర్ నంబర్లు, ఒకే ఇంటిలో 10 మంది కంటే ఎక్కువ ఓటర్లు ఉన్న కేసుల్లో 97 శాతం మేర తనిఖీలు పూర్తి చేసి ఓటర్ల జాబితాను సవరించాం. ఒకే కుటుంబంలోని ఓటర్లు వేర్వేరు పోలింగ్ కేంద్రాలకు మారిపోయిన ఘటనలు విశాఖ, ఎన్టీఆర్ జిల్లాల్లో నమోదయ్యాయి'' అని ముకేశ్‌కుమార్ మీనా వివరించారు.

09.01_Thur-Tharanam 1-8.qxd 1/8/2024 7:20 PM Page 2



# బృందావద్ధాశ్రమం లో అన్నదానం

**-బృందావ వ్యవస్థాపకులు బాలసుబ్బయ్య సుధారాణి**




కడప జనవరి 08 (తరణం విలేకరి)కడప నగరంలోని ఆజాద్ నగర్ లో ఉన్న బృంద ఉద్రాశము నందు ఆదివారం నాడు ఉదయగిరి విజయలక్ష్మి జ్ఞాపకార్థం కొడుకు సోమ భార్గవ్ తండ్రి మునెయ్య అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారని నిర్వాహకులు బాలసుబ్బయ్య సుధారాణి లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నదానం మహా పుణ్య కార్యక్రమము అని ఇలాంటి కార్యక్రమాలు చేయడం వలన సమాజంలో మంచి విలువలతో కూడుకున్న బంధాలు కలిగి ఉంటాయని అన్నారు ఇలాంటి దాతలు ముందుకు వచ్చి అన్నదాన కార్యక్రమం నిర్వహించాలని కోరారు . మునెయ్య మాట్లాడుతూ బృందా వ్యవస్థాపకులు ఆశ్రమాన్ని నడపడం కష్టంతో కూడుకున్న పని అని దానధర్మాలు చేసినంత ఈజీగా ఉండదని అన్నారు. ఇలాంటి ఆశ్రమం నడపడం చాలా అభినందనీయం అని అన్నారు. వీరికి దేవుడు అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని దేవుని ప్రార్థిస్తున్నాను అని అన్నారు.

# ఉపాధ్యాయ సమితి జాతీయ చతుర్థ మహాసభ కు రూ.25,000 వేలు విరాళం అందజేసిన జనసేన పార్టీ నాయకులు

**యల్లటూరు శ్రీనివాస రాజు**



రాజంపేట జనవరి 8 (తరణం ప్రతినిధి) ఉమ్మడి కడప జిల్లా కడప పట్టణం లో ఈనెల 9 వతేదీన శ్రీ శ్రీ శ్రీ కమలానంద భారతి స్వామి వారి ఆశీస్సులతో జరిగే హిందూ ఉపాధ్యాయ సమితి జాతీయ చతుర్థ మహాసభ కు కమిటి సభ్యుల కోరిక మేరకు తమ వంతు విరాళంగా రాజంపేట జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజు సోమవారం రూ. 25,000 వేలు విరాళం అందజేశారు. ఈ విరాళాన్ని రాజంపేట ప్రముఖ విశ్రాంత

ఉపాధ్యాయులు, పట్టణంలో అందరికీ సుపరిచితలైన సమ్మెట శివశంకర్ కుమారుడు, సమ్మెట శశిధర్ (హిందూ ఉపాధ్యాయ సమితి జాతీయ ఆర్థిక కార్యదర్శి) కి రాజంపేట జనసేన పార్టీ కార్యాలయంలో ఇవ్వడం జరిగిందని రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు యల్లటూరు శ్రీనివాస్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. భావితరాల భవిష్యత్తు కోసం నిరంతరం శ్రమిస్తున్న ఉపాధ్యాయులకు ఎప్పుడూ సహకరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు కురవ చంద్రశేఖర్,చామల సురేంద్ర, వేంకటదాసు, ప్రసాద్ రెడ్డి, కిరణ్ కుమార్, యాదవ్ శ్రీ హరి రావు,సల్లా వెంకట సుబ్బారెడ్డి,యల్లటూరు శ్రీనివాస రాజు తదితరులు పాల్గొన్నారు.

# రెజ్లింగ్ క్రీడాకారులు నూతన కార్యవర్గం ఎన్నిక

**- శిలపరశెట్టి బాబి**



(అనకాపల్లి.జనవరి08, తరణం ప్రతినిధి)ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ కార్యదర్శి వి.వెంకటరమణ మరియు స్థానిక అడ్వకేట్ ఏ.ఎస్.వి.ప్రసాద్ పర్యవేక్షణలో జరిగిన అనకాపల్లి నూతన జిల్లా లో గల రెజ్లింగ్ క్రీడాకారులు మరియు క్రీడా ప్రోత్సాహకులు తో జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది (అధ్యక్షులుగా మళ్ళ మాణిక్యాలు) (ఉపాధ్యక్షులుగా డి.వై డి పి సతీష్),(కార్యదర్శిగా నంబారు హేమ సాయి),సహాయ కార్యదర్శిగా కేదారశెట్టి ప్రవల్లిక,రెండవ సహాయ కార్యదర్శిగా బొడ్డేటి చంద్రమౌళి),(కోశాధికారిగా సురిసెట్టీ హృదయ్) (కార్యనిర్వాహక కార్యదర్శి గా ఆళ్ల ప్రవీణ్ కుమార్) (సలహాదారుడుగా శిలపరశెట్టి బాబి) మరియు సభ్యులుగా కర్రి సత్యనారాయణ, లెక్కల కిషోర్,శరగడం సురేంద్ర ,కోన అప్పలరాజు,కాండ్రెగుల మోహేందర్,మద్దాల గణేష్, పోతల సత్యప్రసాద్, ఆదారి జోష్ణ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు,వీరందరినీ రాష్ట్ర అసోసియేషన్ కార్యదర్శి వి .వెంకటరమణ అభినందిస్తూ నూతన కార్యవర్గంలో ఎక్కువమంది జాతీయస్థాయి రెజ్లింగ్ క్రీడాకారులు ఉన్నారు కాబట్టి క్రీడ ను మరింత బలోపేతం అయ్యేలా ఆలోచన చేస్తూ విద్యార్థులు ను ప్రోత్సహించాలని కోరారు.

# భక్తి శ్రద్ధలతో అయోధ్య బాల రాముని స్పర్శిత అక్షింతలు పంపిణీ

(అనకాపల్లి,జనవరి08,తరణం (ప్రతినిధి)అయోధ్య రామ తీర్థ క్షేత్ర ట్రస్ట్ వారు పంపించిన బాల రాముని పవిత్ర స్పర్శిత వృద్ధి చేసిన అక్షింతలు,అయోధ్య రాముని దేవాలయం పటం మరియు ఆహ్వానం పత్రం అనకాపల్లి గవరపాలెం దాసరిగెడ్డ రోడ్డు లో గల శ్రీ బాల గౌరీ పరమేశ్వరుల దేవాలయం వీధి,చుట్టు ప్రక్కల 150 గృహాలకు జనవరి 22 సోమవారం అయోధ్య శ్రీరామ జన్మభూమిలో నిర్మించిన నూతన విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా బాల రాముని స్పర్శిత అక్షింతలు,అయోధ్య రాముని దేవాలయం పటం,ఆహ్వానం పత్రం గడప గడపకు చేరవేసే యజ్ఞంలో భాగంగా రామ భక్తుల సారధ్యంలో గడప గడపకు వితరణ చేయడం జరిగినది,శ్రీరామ్,జై రామ్,జై జై రామ్ అనే మంత్రాన్ని మంత్రోచ్చారణ జపిస్తూ శ్రీ బాల గౌరీ పరమేశ్వరుల దేవాలయం కమిటీ సభ్యులు,స్థానిక రామాలయం కమిటీ సభ్యులు, వీధి పెద్దలు,మహిళా భక్తులు,పిల్లలు శ్రీరామ్,హనుమాన్ జెండాలతో కలశాలను ఊరేగించారు,22వ తేదీన అక్షింతలను ప్రతి ఒక్కరూ తలపై వేసుకోవాలన్నారు,రామాలయంలో భజనలు చేసి ఎల్ఇడి స్క్రీన్ పై అయోధ్య రాముని ప్రాణప్రతిష్ట వీక్షంచాలని, సాయంత్రం ప్రతీ ఇంటి వద్ద 5 దీపాలు వెలిగించాలని తెలిపారు,ఈ కార్యక్రమంలో యల్లపు సన్యాసి నాయుడు, జానకి రామ్,సూరిశెట్టి దేవి మహాలక్ష్మి నాయుడు,నూక అప్పారావు,భీమరశెట్టి నరేష్,కాండ్రేగుల పూర్ణ చంద్ర




రావు,నగేష్,దొరబాబు,గణేష్, శేఖర్,బుజ్జి మహిళా భక్తులు సూరిశెట్టి కుమారి,పద్మ,యల్లపు ఇందిర, సూర్య కాంతం,లక్కీదాడి ఉమా,భీమరశెట్టి పుష్ప, నూకరత్నం,శరగడం కనక లక్ష్మీ, జ్యోతి,సంతోషి,వేణు తదితరులు పాల్గొన్నారు.

# విషం చిమ్ముతున్న చంద్రబాబు

**- బొడ్డేడ శివ**

(అనకాపల్లి.జనవరి08, తరణం (ప్రతినిధి)ప్రజలను మభ్య పెట్టడమే ధ్యేయంగా,జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రజలలోకి వెళ్లనివ్వ,తప్పుడు రాతలతో ప్రజలను ఏమారుస్తూ, పాలకపక్షంపై బురద జల్లడంలో చంద్రబాబు నాయుడు 45 సంవత్సరాల అపారమైన అనుభవాన్ని వాడుతూ,విషపూరిత రాజకీయాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ శివ,రాష్ట్ర వైద్య విభాగ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బొడ్డేడ లక్ష్మీనరసింహారావు,శ్రీశ్రీశ్రీ సూర్యనారాయణ దేవాలయ చైర్మన్ కేఎం నాయుడు, ధ్వజమెత్తారు.ఈరోజు ఇచ్చిన మాట నిలబెట్టుకుని తనకు ఓటు వేసిన ఓటు వేయకపోయినా లబ్ధి పొందే అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి కూడా,వాళ్ళ జీవితం అభివృద్ధి చెందేలా ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ అందులో భాగంగా పథకాలను అందిస్తూ, చేయూతగా ప్రభుత్వం నిలుస్తూ వాళ్ళు మరింత మెరుగైన జీవితం కోసం కలలు కనేలా ప్రభుత్వం సహకారం అందిస్తుంటే ఎక్కడ ఆరోగ్య వ్యవస్థలో గాని, విద్యావ్యవస్థలో గాని లోటుపాట్లు లేకుండా ముందుకు వెళ్తుంటే,తప్పుడు రాతలతో తన గుప్పెట్లో ఉన్న పత్రిక సంపాదికేయులును వాడుకుంటూ ప్రజలలోని ఆలోచనలను అస్తవ్యస్తతకు గురి అవ్వటానికి, విషపూరితమైన రాజకీయాలు చేయిస్తున్న చంద్రబాబుకు తన గౌరవానికి ఇది తగదన్నారు. ప్రజలు విద్యావంతులు అవుతున్నారని,ఆలోచించే సామర్థ్యం ఉన్న వారిని,వారు శ్రీ వైయస్




జగన్మోహన్ రెడ్డి ని మళ్లీ ముఖ్యమంత్రిగా ఓటు వేసి గెలిపిస్తారని ప్రగాఢ విశ్వాసంతో వైసీపీ కార్యకర్తలు తెలుగు నాటి ప్రజలు వేచి చూస్తున్నారని తెలియజేశారు.అనకాపల్లి లో ఎలాంటి వేధింపులు లేకుండా అవినీతి కి తావు లేని పరిపాలన అందించిన మంత్రి గుడివాడ అమర్నాథ్ కి వక్తలు కృతజ్ఞతలు తెలిపారు,ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి దాడి నారాయణరావు,నూకాంబిక ధర్మకర్త బుద్ద నరసింగ రాజు,భోగలింగెస్వర స్వామి ఆలయ ధర్మకర్త వాసుపల్లి తాతీయులు,బుద్ధ మురళి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల పై ప్రభుత్వ నిర్ణయం దౌర్భాగ్యకరం.

**అంగన్వాడీల సమ్మె కు కాంగ్రెస్ నియోజకవర్గం నాయకులు రెడ్డి సాహెబ్ సంఘీభావం.**

**అంగన్వాడీల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు అండగా ఉంటామని భరోసా.**

మదనపల్లె జనవరి 8, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాలలో పనిచేస్తున్న అంగన్వాడి కార్యకర్తలు, సహాయకుల సమస్యల ను పరిష్క రించడం లో వైకాపా ప్రభుత్వం వ్యవహరిస్తున్న విధానం దౌర్భాగ్యకరమని కాంగ్రెస్ మదనపల్లి నియోజకవర్గం నాయకులు రెడ్డి సాహెబ్ ఆరోపించారు. ఆదివారం అంగన్వాడీలు చేపట్టిన 27 వ రోజు నిరవధిక సమ్మె లో పాల్గొని సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీలు తమ న్యాయపరమైన సమస్యలను పరిష్క రించాలని సమ్మెకు దిగితే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరిస్తు న్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చాలీచాలని జీతాలతో వారి బ్రతుకులు దుర్భరంగా మారాయన్నారు. వారికి గౌరవ వేతనం కాకుండా కనీస వేతనం నెలకు రూ.15 వేలు నుండి రూ.20 వేలు ఇవ్వాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలను మూసివేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పన్నాగం పన్నుతోందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులపై ప్రయోగించే యస్మాను కార్మికుల పైన కూడా అమలు చేయడం ప్రభుత్వ ప్రజా వ్యతిరేఖ నిరంకుశ వైఖరి కి అద్దం పడుతుందని ధ్వజమెత్తారు. ఇందులో సుప్రీంకోర్టు ఆదేశాలను బేకాతరు చేశారని విమర్శించారు. సమ్మె చేస్తున్న కాలానికి ప్రభుత్వం జీతాలను కోసేయడం దుర్మార్గమని రానున్న ఎన్నికల్లో ఇందుకు మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.




సమ్మె లో భాగంగా తమ నిరసనను సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట తెలపడానికి అక్క చెల్లెమ్మలు వెళ్తుంటే అక్రమంగా అరెస్టు చేసి రూరల్ పోలీసు స్టేషన్ కు తరలించిన సమయం లోను కాంగ్రెస్ పార్టీ అండగా నిలిచి మద్దతు ఇచ్చిందని గుర్తు చేశారు. అంగన్వాడీల సమ్మెకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతునిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వి వెంకటరమణ, కార్యదర్శి ఎల్ చలపతి, రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షులు డా ఎస్ కె బాషా, మదనపల్లి రూరల్ మండల అధ్యక్షులు వై సురేంద్ర రెడ్డి, ఖాసీం, మహబూబ్ పీర్, ఎస్ ఎం రఫీ, శరత్ కుమార్ రెడ్డీ, సమీర్, రవి, రమణ, సోను అండ్ టీమ్ , పాలేటి, నాగరాజు, బయ్యారెడ్డి, మహమ్మద్, అమీర్ జాన్, ఈశ్వరమ్మ ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకు రాళ్ళు మధుర వాణి, గంగాదేవీ, విజయ, భాగ్యమ్మ, సుజనా, గీతా, లక్ష్మీదేవీ మరియు అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లులు పాల్గొన్నారు.

# బీసీలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించిన ఘనత చంద్రబాబుదే.

**టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి.**

**ఘనంగా జయహెూ బీసీ వాహనాలు ప్రారంభం.**

మదనపల్లె జనవరి 8, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :బీసీలకు సముచిత స్థానం కల్పించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుదేనని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కితాబునిచ్చారు.ఆదివారం మదనపల్లి పట్టణంలోని టిడిపి రాజంపేట పార్లమెంట్ కార్యాలయం నందు బీసీ సెల్ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ ఆధ్వర్యంలో జయహెూ బిసి వాహనాలను అట్టహాసంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి హాజరు కాగా మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా, రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి దొరస్వామి నాయుడు, బీసీ సెల్ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి అనగాని రెడ్డెప్ప, వడ్డెర సాధికార కన్వీనర్ నారాయణ, గాండ్ల సాధికార కన్వీనర్ వెంకటరమణ, కురబ సాధికార కన్వీనర్ జనార్ధన్, సగర సాధికార కన్వీనర్ వేణుగోపాల్, గాండ్ల సాధికార కమిటీ సభ్యులు విజయ్ కుమార్, రాష్ట్ర బీసీ విభాగపు కన్వీనర్ రామ్మూర్తి ఇతర బీసీ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నాలుగున్నరేళ్ల వైకాపా పాలనలో బీసీలకు ఒరిగిందేమీ లేదన్నారు. పేరుకు మాత్రం 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేశారని,చైర్మన్లు, డైరెక్టర్లకు కనీసం కుర్చీలు లేకపోవడం బాధాకర మన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే బీసీలకు రక్షణ చట్టం,కార్పొరేషన్ ద్వారా రుణాలు అందజేస్తా మన్నారు. అనంతరం పి.సురేంద్ర యాదవ్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు




ముఖ్యమంత్రిగా ఉన్నకాలంలో బీసీలకు అనేక ప్రయోజనాలు చేకూరాయన్నారు. ముఖ్యంగా ఆదరణ పథకం కింద సబ్సిడీ ద్వారా పనిముట్లను అందజేశారని, అర్హులందరికీ రుణాలు అందజేశారని, ఎక్కువ సంఖ్యలో రాజకీయ పదవులను ఇచ్చారన్నారు. వైకాపా పాలనలో బీసీలపై దాడులు,దౌర్జన్యాలు అమాంతం పెరిగిపో యాయన్నారు.బీసీల ఓట్లతో గద్దెనెక్కిన జగన్మోహన్ రెడ్డి బీసీలను అణగదొక్కుతున్నారని విమర్శించారు.జయహెూ బిసి వాహనాల ద్వారా రాజంపేట పార్లమెంట్ పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో బీసీలను చైతన్య పరుస్తామన్నారు.ముఖ్యంగా మండల స్థాయి, నియోజకవర్గ స్థాయిలో వైకాపా ప్రభుత్వం బీసీలకు చేసిన ద్రోహాన్ని ఎండగాడతామన్నారు. వచ్చే శాసనసభ ఎన్నికల్లో టిడిపి గెలుపు కోసం, చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయడానికి బీసీలని ఏకతాటిపై తీసుకొస్తా మన్నారు.

09.01_Thur-Tharanam 1-8.qxd 1/8/2024 7:20 PM Page 3



# కార్మికుల సమస్యలను సత్వరమే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలి.

**అంటు రోగాలు, విష జ్వరాల నుండి ప్రజలను కాపాడాలి.**

**రాజంపేట పార్లమెంట్ జిల్లా బిజెపి ప్రదాన కార్యదర్శి యల్లం పల్లి ప్రశాంత్.**





మదనపల్లె జనవరి 8, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :రాష్ట్ర వ్యాప్తంగా మునిసిపల్ కార్మికులు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ఆరు రోజులు గా సమ్మె చేస్తున్న దృశ్యా కార్మికుల సమస్యలను సత్వరమే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి వాటిని పరిష్కరింప జేసి, అంటురోగాలు, విష జ్వరాల ప్రజలను కాపాడాలని బిజెపి నాయకులు జాతిపిత విగ్రహానికి మరియు ఆర్డీఓ కు వినతి పత్రం అందజేశారు. సోమవారం బిజెపి పట్టణ మాజీ అధ్యక్షులు బర్నే పల్లి రవికుమార్ ఆధ్వర్యంలో పట్టణ పారిశుధ్య సమస్యలను ఆర్డీఓ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా రాజంపేట పార్లమెంట్ జిల్లా బిజెపి ప్రదాన కార్యదర్శి యల్లం పల్లి ప్రశాంత్ మాట్లాడుతూ చలికాలం కావడం వర్షాలు సైతం కురుస్తున్న నేపథ్యంలో పట్టణంలో ఎక్కడ చూసినా జలుబు, విష జ్వరాలతో ప్రజలు బాధపడుతున్నారన్నారు. మదనపల్లె మునిసిపాలిటీ పరిధిలో సమ్మె చేస్తున్న పారిశుధ్య కార్మికులందరూ వెంటనే విధులలో చేరే లాగ తగు చర్యలు తీసుకొని పుర ప్రజలను అంటు రోగాలనుండి, విష జ్వరాల నుండి కాపాడాలని కోరారు. బిజెపి మదనపల్లె పట్టణ బర్నే పల్లి రవికుమార్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల సమస్యలను పరిష్క రించడంతో పాటు ప్రజా రోగ్యాన్ని కాపాడడానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అంతే కాకుండా మారిన వాతావరణ పరిస్థితుల్లో రోగాలు ప్రబలకుండా వెంటనే జాగ్రత్తలు తీసుకునేలా చర్యలు తీసుకోవడంతో పాటు కార్మికులు సమస్యలను పరిష్కరించి విధులకు హాజరయ్యేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి బాల సుబ్రహ్మణ్యం యాదవ్, మదనపల్లి అసెంబ్లీ కో కన్వీనర్ మధు, జిజేపీ సీనియర్ నాయకులు డాక్టర్ అజంతుల్లా ఖాన్, క్రిష్ణయ్య వర్మ, పూల నాగరాజు మరియు క్యాకర్తలు పాల్గొన్నారు.

# రస రమ్యంగా లాఫింగ్ క్లబ్ కార్యక్రమం

**- బొడ్డేడ మురళి**



(అనకాపల్లి.జనవరి08, తరణం ప్రతినిధి)లాఫింగ్ క్లబ్ కార్యక్రమం సండే వైఎంవిఏ శ్రీధరాల వెంకటరమణ హాల్ నందు అత్యంత రసరమ్యంగా జరిగిందని అధ్యక్షులు, కార్యదర్శి దాడి వాసు,మురళి అన్నారుఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానం చైర్మన్ కొణతాల మురళీకృష్ణ సత్కరించడం జరిగింది,అనంతరం అనకాపల్లి లాఫింగ్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన అదుర్స్ కామెడీ షోఅనకాపల్లి కెవ్వు కేక ఆనంద్ మేజిక్ మరియు జోక్స్ అనకాపల్లి, సీనియర్ కళాకారులచే పెళ్లిచూపులు స్కిప్ట్ పులకండ విజయబాబు ఈల పాట మరియు జోక్స్ హాస్య ప్రియులందరినీ అలరింపజేశాయని వాసు,మురళి అన్నారు.ఈ కార్యక్రమంలో వినకోట బుచ్చిరాజు రాపేటి నారాయణరావు,వుద్దగిరి శ్రీనివాసరావు భీమరశెట్టి వరాహ దాడి సూరిబాబు దావన్ పాల్గొన్నారు.

# కనీసవేతనం భౌతికమైనది దానిని విస్మరించే ప్రభుత్వాలకు నిష్క్రమణ తప్పదు

**-వైసీపీ ప్రభుత్వానికి జవాబుదారీతనంలేదు.**

**-ఐసిడిఎస్ కు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 2% శాతం నుండి 0.45% శాతానికి బడ్జెట్ తగ్గించారు.**

**- "ఎస్మా చట్టం" అంగన్వాడీలకు వర్తించదు, కార్మికులు విరమిస్తేనే "సమ్మె" ఆగుతుంది.**

**- అంగన్వాడిల 27వ రోజు సమ్మె శిబిరం వద్దే మద్దతుగా "ఆల్ పార్టీల రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్".**



కడప, చిన్న చౌక్, జనవరి-08-(తరణం విలేఖరి)- జనవరి 7వ తేదీ కడప కలెక్టర్ ఆఫీస్ ఎదుట సిఐటియు, ఏఐటీయూసీ, ఐ ఎఫ్ టి యు , అనుబంధ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్లు 2023 డిసెంబర్ 12వ తేదీ నుండి గత 27 రోజులుగా కనీస వేతనాలకోసం, జగన్ ఎన్నికల వాగ్దానం అమలుకోసంచేస్తున్న "సమ్మె"కు మద్దతుగా 27వ తేదీ వారిదీక్షల శిబిరంముందు సిపిఎం, సిపిఐ, తెలుగుదేశం, జనసేన, కాంగ్రెస్ , బి ఎస్ పి, లోక్ సత్తా, ఆమ్ ఆద్మీ, మద్దతు తెలియజేస్తూ "రౌండ్ టేబుల్ సమావేశం" సిపిఐ జిల్లా కార్యదర్శి జి.చంద్ర అధ్యక్షతన జరిగింది. భారత కమ్యూనిస్టుపార్టీ (మార్క్సిస్ట్), కడప జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్, తెలుగుదేశం పార్టీ పోలీస్ సభ్యులు కే.శ్రీనివాసులు రెడ్డి , లక్ష్మిరెడ్డి , హరిప్రసాద్, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు సుంకర శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎస్.ఏ.సత్తార్, బి ఎస్ పి పార్టీ జిల్లాఅధ్యక్షులు ఎస్.గుర్రప్ప , ఆర్ సి పి రాష్ట్రఅధ్యక్షులు రవిశంకర్ రెడ్డి, లోక్సత్తాపార్టీ నాయకులు కృష్ణ, ఆమ్ ఆద్మీపార్టీ నాయకులు శ్రీనివాసులు, ఎస్సీ , ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళ సంఘాలు, సిఐటియు, ఏఐటీయూసీ, ఐ ఎఫ్ టి యు నాయకులు, నాయకురాళ్లు అంగన్వాడీల సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ మాట్లాడారు. సిపిఎం కడప జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ... కనీస వేతనం 26000 లు ప్రభుత్వరంగ, ప్రభుత్వ అనుబంధశాఖల్లో పనిచేస్తున్న కార్మికులకు, ఉద్యోగులకు ఇవ్వాలని భారత రాజ్యాంగంచే, అధికారికంగా పార్లమెంట్ చే నియమించబడ్డ రాజ్యాంగ వ్యవస్థలు జాతీయ లేబర్కమిషన్, సుప్రీంకోర్టు ఆదేశించాయన్నారు. 1957లో కేరళలో మొట్టమొదటి జాతీయ కాంగ్రెస్ పార్టీ యేతర కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడిందని,1965లో రామ్ మనోహర్ లోహియా, జయప్రకాష్ నారాయణలాంటి వారి నాయకత్వంలో , దేశంలోనే అత్యంత పెద్దరాష్ట్రమైన ఉత్తరప్రదేశ్లో కాంగ్రెస్ యేతర బీ.సీ.ల ప్రభుత్వం ఏర్పడిందని, ఇది సహించలేని నాటి కాంగ్రెస్ పార్టీ బ్రాహ్మణవాదులు, ప్రతిపక్షాలకు ప్రభుత్వఉద్యోగులు సహకరిస్తున్నారనే నెపంతో సర్వీసులో

ఉన్న ఉద్యోగులను నిష్కారణంగా రిమూవ్ చేయడానికి తెచ్చిన నల్లచట్టం, రాజ్యాంగ విరుద్ధచట్టం 'ఎస్మా చట్టం" అని వారు తెలిపారు. ఇలాంటి నియంత్రిత్వాన్ని ప్రేరేపించే చట్టాలను తిరస్కరిస్తూ, పెద్ద ప్రజాఉద్యమం దేశవ్యాప్తంగా వచ్చిందని దాని పర్యావసానంగానే 1978లో దేశరాజధాని ఢిల్లీ చుట్టూఉన్న 10 రాష్ట్రాలలో కాంగ్రెస్సేయేతర ప్రభుత్వాలు ఏర్పడ్డాయని వారు గుర్తుచేశారు. ఆంధ్రరాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అంగన్వాడీల సమ్మెడిమాండ్లు వారి యూనియన్ లను పిలిచి చర్చించి పరిష్కరించకుండా సమ్మె అణిచివేయడానికి, ఎస్మాచట్టాన్ని రాష్ట్రప్రభుత్వ ఆర్డర్ ద్వారా జీ.వో నెంబర్ 2 విడుదల చేసిందని, ఈ చట్టం సర్వీస్ రిజిస్టర్లో ప్రభుత్వ ఉద్యోగం నమోదైన వారిపై మాత్రమే ప్రయోగించేదని, అదితెలియక , అంగన్వాడీలు, ఆయాలు, ప్రభుత్వఉద్యోగులు కాదని ప్రభుత్వ సర్వీసెస్ లేదని ఒకవైపు ప్రభుత్వమే చెప్తూనే , మరోవైపు ఎస్మాచట్టాన్ని ప్రయోగించడం వారికి పరిపాలనపై అవగాహన రాహిత్యం బట్టబయలు చేస్తుందన్నారు. 2024 లో రాష్ట్ర రాజకీయాల్లో పెనుమార్పులు రాబోతున్నాయని , వైసీపీకి ఆమార్పు కనువిప్పుచేస్తుందని హెచ్చరించారు. సమానపనికి సమానవేతనం భౌతికమైనదని దాన్ని విస్మరించే ప్రభుత్వాలకు నిష్క్రమణ తప్పదన్నారు. తెలుగుదేశంపార్టీ రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు కె.శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ... జగన్ పాలనలో సంక్షేమ పథకాలు పేరుగొప్ప ఊరు దిబ్బలాగా మారాయని, పథకాలపేర్లు మార్చడంలో ఉన్నఆసక్తి , శ్రద్ధ ఆ పథకాలకు నిధులు మంజూరు చేయడంలో కనిపించడంలేదని విమర్శించారు. జనసేన పార్టీ జిల్లాఅధ్యక్షులు సుంకర శ్రీనివాసులు మాట్లాడుతూ... ప్రజలపై జగన్ కు ఉన్నా డొల్లప్రేమ రాష్ట్రప్రజలు అర్థం చేసుకుంటున్నారని రాబోవుఎన్నికల్లో జగన్ కు బుద్ధిచెబుతారని అన్నారు. కాంగ్రెస్ పార్టీనాయకులు ఎస్సీ సత్తార్ మాట్లాడుతూ.. జగన్ ప్రభుత్వానికి జవాబుదారీతనం లేకుండా పోయిందని అంగన్వాడీలకు బడ్జెట్లో 0.45% మాత్రమే కేటాయించారని గతంలో రెండుశాతం బడ్జెట్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించేవని గుర్తుచేశారు. శనివారం రాష్ట్రప్రభుత్వం విడుదలచేసిన జీవో నెంబర్ రెండు ఎస్మా చట్టప్రయోగం కాపీలను దగ్ధంచేశారు.

# మళ్లీ మీరే మా ఎమ్మెల్యే సార్

**మెడిసిన్ సాయానికి 10మందికి రూ.50 వేలు విరాళం**

**వాసుపల్లి గణేష్ పై ప్రశంసల జల్లు**

**మావోడంటూ దక్షిణంలో ప్రజాధారణ**



(విశాఖపట్నం.జనవరి08, తరణం ప్రతినిధి)వాసుపల్లి మావోడు... మేమే మళ్ళీ ఎమ్మెల్యేగా గెలిపించుకుంటాం అంటూ దక్షిణ ప్రజలు,వైసీపీ నాయకులు గంటపదంగా చెబుతున్నారు.ఇటువంటి ఎమ్మెల్యేని గెలిపించుకోవడం మా బాధ్యతని ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.ప్రజా సేవలోనే కాదు ఆర్థిక సాయంలో కూడా సొంత బిడ్డలా దక్షిణ ప్రజలకు ఎమ్మెల్యే వాసుపల్లి అండగా నిలుస్తున్నారు.ఈ మేరకు సోమవారం రూ.5000 చొప్పున పదిమంది రోగులకు రూ.50 వేలును అందజేసి ప్రతి ఇంటికి వెళ్లి ఓదార్చి అండగా నిలిచారు.39 వ వార్డులో కోటవీధి వాడబలిజి కులానికి చెందిన మైలపిల్లి అప్పల నరసింహ (58),37వ వార్డులో చాకలి కులానికి చెందిన మహిళ అనారోగ్యం వలన చనిపోవడంతో ఆమె కుటుంబ సభ్యులు కలిసి పరామర్శించి ఐదువేల రూపాయలు అందజేశారు.అలాగే 37వ వార్డులో తెలకాలవీధి యాదవ్ కులంకి చెందిన కొల్లాబోయిన వీర్రాజు (50), 37వ వార్డు గొల్లవీధి వాడబలిజ రాగత కొండమ్మ (46),35వ వార్డు వెలమపేటలో కొప్పుల వెలమ కులానికి చెందిన చోడవరపు లక్ష్మి (46) ల నేరుగా రోగులకు ఇళ్లకు వెళ్లి పరామర్శించారు. 35 వార్డు పండా వీధి ఎస్సీ మాల కులం కు చెందిన పుర్రి దుర్గాప్రసాద్ (21),శెట్టి బలిజి కులానికి చెందిన పోలవరపు ఆదిలక్ష్మి (42),33,వ వార్డు గోవింద్ రోడ్డు తూర్పు కాపు కులానికి చెందిన మాచర్ల రవి (63),గౌరీ స్ట్రీట్ లో గవర కులానికి చెందిన కాండ్రేగుల చిరంజీవి(62),గవర కులానికి చెందిన పిళ్ళా పోలారావులకు 5000 రూపాయలు చొప్పున నగదును వాసుపల్లి గణేష్ కుమార్ అందజేసి భరోసా కల్పించారు.ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ రెండుసార్లు తనని గెలిపించి,మూడోసారి కూడా తన కుటుంబ సభ్యుల ఆదరిస్తున్న తన ప్రజలందరికీ రుణపడి ఉంటానని,వారికి సేవ చేసుకోవడం తన బాధ్యతని వాసుపల్లి తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే తో పాటు కార్పొరేటర్లు,మండల ప్రెసిడెంట్స్, వార్డ్ ప్రెసిడెంట్స్, క్లస్టర్ ఇంచార్జెస్,స్టేట్ డైరెక్టర్లు, స్టేట్ %౮% జిల్లా సీనియర్ నాయకులు,ఆలయ చైర్మన్లు, సచివాలయం కన్వీనర్స్, గృహశారదులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలపై ఎస్మా అప్రజాస్వామికం

**- కొణతాల వెంకటరావు ఆక్షేపన**



(అనకాపల్లి.జనవరి08,తరణం ప్రతినిధి)ఉద్యోగస్తులతో ఫ్రెండ్లీ మంచి ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకుంటున్నానన్న, వారి ఓట్లతో గెలిచి ఎప్పుడో ఇందిరమ్మ కాలమునాటి ఎస్మా చట్టాన్ని ఆంధ్ర రాష్ట్రంలో జగన్ రెడ్డి పాలనలో అమలు చేస్తామని అనడం జగన్ రెడ్డి పెత్తందారి తనానికి నిదర్శనంగా ఉందని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు వైసీపీ ప్రభుత్వం పై విరుచుకుపడ్డారు,ఎన్నికలకు ముందు తెలంగాణ కంటే మెరుగైన జీతాన్ని ఇచ్చి ఆదుకుంటానని చెప్పి, పదవీకాలం ముగుస్తున్న సమయంలో అంగన్వాడి ఉద్యమాన్ని అణచివేసి పోలీసులతో ఉద్యమాలను ఆపడం ముమ్మాటికి నియంతృత్వత పోకడలకు నిదర్శనమని వెంకటరావు అన్నారు.ఉడత ఊపులతో తాటాకు చప్పళ్ళతో కార్మిక వర్గాన్ని భయపెట్టి లొంగ తీసుకోవాలని అనుకోవడం వైసీపీ పాలకుల దుర్నీతికి నిదర్శనమని వెంకటరావు ఆవేదన వ్యక్తుపరిచారు. మున్సిపల్ కార్మికులు, సర్వ శిక్షణ అభియాన్ ఉ ద్యోగులు, రేపు మాపో 104,108 ఉద్యోగులు,సమ్మెబాట పట్టబోతున్నారని,వీరంతా ఆర్థికపరమైన డిమాండ్ విషయం మాట్లాడుతుంటే మంత్రుల కమిటీ తూతూ మంత్రంగా చర్చలు జరపడం, వచ్చే ప్రభుత్వ%శీ%లో అమలు చేస్తామని చెప్పడం చూస్తుంటే, వీరి పరిస్థితి దెయ్యాల వేదాలు వర్ణించిన చందంగా ఉందని, ఇప్పటికే ఉద్యోగులు ఉ పాధ్యాయులు అంగన్వాడీలు,ఆశా వర్కర్లు, మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు,సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు,ఆర్టీసీ కార్మికులు, కాంట్రాక్టు ఉద్యోగులు, అవుట్సోర్సింగ్ ఉద్యోగులు, రాష్ట్రంలో ఉద్యోగ వర్గాలందరూ కూడా పోరుబాటను ఉంటే మంత్రులు ఎమ్మెల్యేలు బస్సు చేస్తున్నారని యాత్రలతో కాలక్షేపం చేస్తున్నారని,ఇంత జరుగుతున్న ముఖ్యమంత్రి ఒక్కసారి కూడా ఉద్యోగ సంఘాలతో చర్చించకపోవడం ఇతని యొక్క అహంకారానికి పెత్తందారి తనానికి ముమ్మాటికి నిదర్శనమని వెంకటరావు అన్నారు.నాడు ఎన్నికల్లో ఓట్ల కోసం రోడ్డు మీదకు వచ్చిన జగన్ రెడ్డి నేడు ముఖ్యమంత్రి పదవి చేపట్టినప్పటి నుండి తాడేపల్లి ప్యాలెస్ కి పరిమితం అవుతున్నారని ప్రజలను చూడడానికి ఇష్టపడటం లేదని మరలా ఎన్నికలు రానున్నాయి కాబట్టి ఈ నెల 24 నుండి ప్రజలకు దర్శనమిస్తామని నియంత పిలుపు ఇవ్వడం ముమ్మాటికి ఆశ్చర్యం కలిగిస్తుందని,ఇతని యొక్క చేష్టలు ఇప్పుడిప్పుడే మంత్రులకు ఎమ్మెల్యేలకు వైసీపీ నాయకులకు అర్థం అవుతుందని,జగన్ రెడ్డి నిజస్వరూపం తెలుసుకోవడానికి నాలుగు సంవత్సరాలు ఏడు మాసాలు పట్టిందని,ఇతను వంటి నయవంచకుడను అయిన జగన్ రెడ్డిని సాగనంపడానికి, బంగాళాఖాతంలో కలపడానికి ప్రజలతో పాటు వైసిపి కూడా సిద్ధమైందని వెంకటరావు వ్యాఖ్యానించారు.విలేకరుల సమావేశంలో నోబెల్ టీచర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు కాండ్రేగుల సత్యనారాయణ తెలుగుదేశం పార్టీ పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి కోట్ని రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తులసిరెడ్డిని రాజంపేట పార్లమెంటు కోఆర్డినేటర్ గా నియమించినందుకు హర్షం

**-కాంగ్రెస్ పార్టీ రాష్ట్రకార్యదర్శి చీకటి చార్లెస్.**



కడప, చిన్న చౌక్, జనవరి -08-(తరణం విలేఖరి)-కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ తులసిరెడ్డిని రాజంపేట పార్లమెంటు కోఆర్డినేటర్ గా నియమించినందుకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్ హర్షం వ్యక్తంచేశారు. అనుభవజ్ఞుడైన తులసిరెడ్డిని నియమించినందుకు మాకు ఎంతగానో సంతోషంగాఉందని ఆయన తెలియజేశారు. ఆయనను ఉన్నతపదవిలో నియమించిన రాష్ట్రనాయకులు గిడుగు రుద్రరాజుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సేవాదళ్ మాజీ చైర్పర్సన్ షేక్ గౌసియా, జిల్లా నాయకురాలు పి నాగరాణి, ఎస్సీ సెల్ నాయకుడు ఆనందు తదితరులు పాల్గొన్నారు.

# కనుల పండువగా అమ్మవారి ఆరాధనోత్సవాలు

## మార్మోగిన ఈశ్వరీదేవి నామస్మరణ






బ్రహ్మంగారి మఠం, జనవరి 08(బాల గురయ్య, తరణం విలేఖరి) : 'వర ప్రదాయిని.. జగజ్జనని' అంటూ భక్తులు శరణు వేడారు. 'కొలిచే వారి కొంగు బంగారమై నిలిచే తల్లీ.. మమ్మల్ని చల్లంగా చూడు' అంటూ భక్తి శ్రద్ధలతో ప్రార్థించారు. ఈశ్వరీదేవి మఠం జగన్మాత నామస్మరణతో మార్మోగింది. బ్రహ్మంగారి మఠంలోని శ్రీఈశ్వరీదేవి మఠంలో అమ్మవారి ఆరాధన గురుపూజ మహొత్సవాలు కనుల పండువగా నిర్వహిస్తున్నారు. ఐదో రోజు పూర్వపు మఠాధిపతి వీరబ్రహ్మయ్యాచార్య సాముల వారి ఆరాధన నిర్వహించారు. ఉదయం ప్రభాత సేవ, అభిషేకం, బిల్వదళార్చన, గురుపూజ విధులు చేపట్టారు. మఠాధిపతి శ్రీ వీర శివ కుమార స్వామి, రాజేశ్వరిదేవి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం ద్వార పూజ, నైవేద్యం, మంత్ర పుష్పం, నీరాజనం, తీర్థప్రసాద వినియోగం తదితర కార్యక్రమలు చేపట్టారు. రాత్రిగ్రామోత్సవం ఉత్సాహ భరితంగా జరిగింది. బ్రహ్మంగారి మఠానికి చెందిన శ్రీచిన్మయామిషన్ వారి గీతాపారాయణం భక్తులను అలరించింది. సోమిరెడ్డి పల్లె గ్రామం శ్రీ సీతారామభజన మండలి ఆధ్వర్యంలో చేపట్టిన భజన కార్యక్రమం ఆకట్టుకుంది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జగన్మాత శ్రీఈశ్వరీదేవిని దర్శించుకున్నారు. వారికి అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ బీవీ జగన్ మోహన్ రెడ్డి, వొమ్మిన చిన్న ఈశ్వరయ్య శ్రేష్టి, మారంరెడ్డి రామనారాయణ రెడ్డి, కడారు విశ్వనాథాచార్యులు, అంకిరెడ్డిపల్లె ఓబుల్ రెడ్డి, తమిదల కోటిరెడ్డి, నొస్సం సుబ్రహ్మణ్యాచారి, పోలు పోలేటమ్మగారి సుబ్బారెడ్డి, బాల హుస్సేన్ రెడ్డి, కోడూరి సుబ్రహ్మణ్యాచారి, యాకశిరి జయలక్షుమ్మ, కల్లూరి కేశవాచారి, మహేశ్వరాచారి, నాగర త్నామాచారి తదితరులు పాల్గొన్నారు.భక్తులతో కళకళబ్రహ్మంగారి మఠంలోని ప్రముఖ దర్శనీయ స్థలాలు ఆదివారం సెలవు రోజు కావడంతో భక్తులతో కళకళలాడున్నాయి. అమ్మవారి ఆరాధనోత్సవాలకు వచ్చిన వారు పరిసర ప్రాంతాల్లోని ఆలయాలను దర్శించుకుంటున్నారు. శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి మఠం, స్వామి వారి నివాస గృహం, పోలేరమ్మ చేత నిప్పు తెప్పించిన రచ్చబండ, పోలేరమ్మ గుడి, కక్కయ్య మఠం, బ్రహ్మంసాగర్ ప్రాజెక్టు, ఈశ్వరీదేవి తపస్సు చేసిన గుహ, సిద్ధయ్య మఠం, అక్కంపేటలోని నాగలింగేశ్వర స్వామి ఆలయం( విభూది లింగం), మద్దాయత్రి విశ్వకర్మ వంశవృక్ష దేవాలయం, రామాలయం (భజన మందిరం) తదితర ప్రాంతాలను సందర్శించారు.

# పార్టీలుమారడంలో ఎమ్మెల్సీ రామచంద్రయ్య నెంబర్ వన్

## వైసీపీ జిల్లా అధ్యక్షులు కె. సురేష్ బాబు



కడపజనవరి 08(తరణంవిలేకరి) రంగులు మార్చడంలో ఊసరవెల్లి, పార్టీలు మారడంలో సి. రామ చంద్రయ్య ఇరువురు ఘనాపాటి లని వైసీపీ జిల్లా అధ్యక్షులు కె.సురేష్ బాబు ఆరోపిం చారు. సోమవారం అపూర్వ కళ్యాణ మండపంలోని క్యాంపు కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తల్లిపాలు తాగి బొమ్మును కొరికిన చందంగా రామచంద్రయ్య కూడా పార్టీలలో పదవులు అనుభ వించడం, పదవుల కోనంపార్టీలు మారడం, పోతూ పోతూ పదవు లిచ్చిన వారిని విమర్శించడం ఆయ నకు పరిపాటిగా మారింద న్నారు. టీడీపీని వీడుతూ చంద్రబాబును, వైసీపీని వీడుతూ ముఖ్యమంత్రి వై. ఎస్. జగన్మోహన్ రెడ్డి విమర్శించడం సిగ్గుచేటన్నారు. ఐదు " సార్లు పార్టీలు మారిన ఘనత రామచంద్రయ్యకే దక్కిందన్నారు. టీడీపీ, ం ప్రజారాజ్యం, కాంగ్రెస్, వైసీపీ మళ్లీ టీడీపీ ఇలా పార్టీలు మారిన రామచంద్రయ్యకు ముఖ్యమంత్రిని విమర్శిస్తే స్థాయి ఎక్కడిదని ప్రశ్నించారు. - బలిజకులస్తులకు ప్రాధాన్యతనిస్తూ సీనియర్ నేత అనే గౌరవం తో రామచంద్రయ్యను పార్టీలోకి ఆహ్వానించి గౌరవంగా ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం జరిగిందన్నారు. నాడు రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని చంద్రబాబునాయుడును, నేడు రాష్ట్రాన్ని దివాలా తీయించారని జగన్మోహన్రెడ్డిని విమర్శించడం బాధకరమన్నారు. ఆయనకు ఏమాత్రం నైతికత ఉన్నా ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి టీడీపీలోకి వెళ్లాలనిపేర్కొన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తుందని కలులుగని తద్వారా రాజకీయ పదవులను ఆశించి వైసీపీని వీడిన రామచంద్రయ్యకు ఆశాభంగం తప్పదన్నారు. మరల వచ్చేది జగన్ ప్రభుత్వమేనని అన్నారు. టీటీడీ బోర్డు మెంబర్ యానాదయ్య మాట్లాడుతూ ఒక కార్పొరేటర్ను కూడా గెలిపించుకోలేని నత్తా రామచంద్రయ్యకు లేదని ఏ మాత్రం సిగ్గు, శరం,మానం ఉన్నా ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి టీడీపీలో చేరాలని ధ్వజమెత్తారు. రామచంద్రయ్యకు ప్రజాక్షేత్రంలో బలంలేకున్నా పదవి ఇచ్చి ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి గౌరవించారని అన్నారు. ఈ సమావేశంలో ఉద్యానవనశాఖ సలహాదారులు సంబటూరు ప్రసాదరెడ్డి, కార్పోరేటర్లు మల్లికార్జున, రామలక్ష్మణరెడ్డి. ఎస్సీ సెల్ అధ్యక్షులు వినోద్కుమార్, వైసీపీ నాయకులు, కిరణ్, లక్ష్మీనారాయణలు పాల్గొన్నారు.

# నిరుద్యోగసమస్య పరిష్కారానికి టీడీపీ కట్టుబడిఉంది

## -రాష్ట్ర టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డి.




కడప , చిన్న చౌక్ , జనవరి-08-(తరణం విలేఖరి)కడపనగరం వేదికగా జరుగుతున్న రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్(ఆర్ ఎస్ యు ) 9వ రాష్ట్ర మహాసభలసందర్భంగా ఆదివారం కడప స్థానిక సంధ్యసర్కిల్ నుంచి రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన ఆర్ ఎస్ యు నాయకులు ప్రదర్శనగా ఎస్ వి ఇంజనీరింగ్ కళాశాల వరకు నిర్వహించారు. అనంతరం ఆర్ ఎస్ యు జెండాను రాష్ట్రఅధ్యక్షులు రవిశంకర్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం ఎస్ వి ఆడిటోరియంలో రవిశంకర్ రెడ్డి అధ్యక్షతన సభప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా వచ్చిన టీడీపీ రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగం అస్తవ్యస్తంగా ఉందని,విద్యారంగాన్ని అభివృద్ధిచేయడంలోనే కాకుండా అన్నిరంగాలలో రాష్ట్రప్రభుత్వం విఫలంచెందిందని విమర్శించారు. టీడీపీ విద్యార్థులకు, యువతకు, నిరుద్యోగులకు అన్నివిధాలుగా తోడుగా ఉంటామని రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగాఉన్న అన్నిశాఖల ఉద్యోగాలను భర్తీ చేస్తామనితెలియజేశారు. నిరుద్యోగ సమస్య పరిష్కారానికి పరిశ్రమలను ఏర్పాటుచేస్తామని తెలిపారు. రాష్ట్రం ఐదు సంవత్సరాల కాలంలో అన్నిరంగాల్లో వెనుకబడిందని అందుకు ప్రధాన కారణము ముఖ్యమంత్రి చేతకానితనమని తెలిపారు.ఆర్ ఎస్యు నాయకత్వంచేస్తున్న ప్రతిపోరాటానికి అన్నివిధాలుగా సహకరిస్తామని తెలియజేశారు. ఆర్ ఎస్ యు రాష్ట్రఅధ్యక్షులు రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ మహాసభలకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 200 మంది ఆర్ ఎస్ యు నాయకులు పాల్గొన్నారని తెలిపారు. ఈ రాష్ట్రమహాసభలలో ఈ సంవత్సరం జరిగిన పోరాటాలపై చర్చించడం జరిగిందన్నారు. అలాగే 2014 విభజన చట్టంలోఉన్న అంశాలపై ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.రాష్ట్రం విడగొట్టి పదిసంవత్సరాలు అవుతున్నప్పటికి ప్రత్యేక హొదా, పోలవరం ప్రాజెక్టు,కడప

ఉక్కుపరిశ్రమ అనంతపురంలో సెంట్రల్ యూనివర్సిటీ,బెల్, నాసిన్ పరిశ్రమ, కర్నూల్ లో 400 కోట్లతో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, రైల్వే కోచ్ నిర్మాణపరిశ్రమ, తిరుపతిలో కండలేరు ప్రాజెక్టు,చిత్తూరులో చెన్నై- విశాఖ పారిశ్రామిక కారిడార్ నిర్మాణం లాంటి విభజన హామీల్లో ఏఒక్కటి అమలు కాలేదని అన్నారు. రాష్ట్రప్రజల్ని నిలువునా మోసంచేసిన బిజెపి అంతటితో ఆగకుండా రాష్ట్ర స్థానిక అభివృద్ధికి గుండెకాయలాంటి విశాఖఉక్కును ప్రైవేటీకరణచేసి ఆంధ్రప్రదేశ్ కు తీరని ద్రోహంచేశారని ఆయన తెలిపారు. రాష్ట్రంలోని పార్లమెంటు సభ్యులు, రాజ్యసభ సభ్యులు ఎవరుకూడా ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం కొనసాగించకపోవడం దుర్మార్గమన్నారు. కడపలో ఉక్కుపరిశ్రమ ఏర్పాటుచేయడానికి ఇక్కడి భూగర్భంలో 64 రకాల ఖనిజనిక్షేపాలు ఉన్నాయని,సున్నపురాయి మొదలు విలువైన ఇనుము, అత్యంత విలువైన డోలమైట్,బంగారము, వజ్రాలు ఈనేలలో ఉ న్నాయన్నారు.వీటి ఆధారంగా పరిశ్రమలు ఏర్పాటుచేస్తే యువతకు ఉపాధికలిగి నిరుద్యోగ సమస్యలేకుండా పోతుందని,ఉపాధిలేక ఇక్కడ చదువుతున్న యువత ఉద్యోగాల కోసం ఇతరరాష్ట్రాలకు, ఇతర దేశాలకు వలస బాటపడుతున్నారని,కొందరు యువకులు ఉద్యోగ అవకాశాలు లేమితో తల్లిదండ్రులకు భారంకాలేక బలన్మరణాలకు పాల్పడుతున్నారన్నారు. మరికొందరు గల్ఫ్ దేశాలకు వలసపోతున్నారని ఇప్పటికైనా పార్టీలకతీతంగా అన్నిరంగాలలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికోసం విభజన చట్టంలోఉన్న హామీలకోసము కలిసి పోరాటంచేయాలని డిమాండ్ చేశారు.విద్యారంగానికి రాష్ట్రప్రభుత్వం కేటాయింపులు నామమాత్రంగానే ఉన్నాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ హాస్టల్లలో చదువుతున్న విద్యార్థులు నిత్యం అనేకసమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని హాస్టల్లకు రెగ్యులర్ వార్డెన్ లు లేకపోవడంతో విద్యార్థులతోనే రాష్ట్రప్రభుత్వం నెట్టుకు వస్తా ఉందని తెలిపారు. దీంతో విద్యార్థులపై పర్యవేక్షణకరవై నిత్యం విద్యార్థులు ప్రమాదాల బారిన పడుతూ ఉన్నారని,హాస్టల్లో చదువుకుంటున్న విద్యార్థులకు మెస్, కాస్మోటిక్,చార్జీలు విడుదల చేయకపోవడంవల్ల వారు తీవ్రఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు. కస్తూర్బా పాఠశాలలో ప్రారంభించిన ఇంటర్ కోర్సులకు అధ్యాపకులను నియమించకుండా కాంట్రాక్టు, గెస్ట్ ఆద్యాపకులతో ప్రభుత్వం కాలక్షేపంచేయడం, అలాగే గురుకుల పాఠశాలలో పూర్తిస్థాయి అధ్యాపకులు నియమించకపోవడం, ఇవన్నీకూడా ప్రభుత్వ విద్యారంగం రోజురోజుకు ప్రాధాన్యత తగ్గేలాగా చేస్తున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు.ఈ మహాసభలో రాష్ట్రకార్యదర్శి శ్రీధర్, కడపజిల్లా అధ్యక్షులు ప్రశాంత్, చిత్తూరుజిల్లాఅధ్యక్షులు క్రిష్ణ రెడ్డి, గుంటూరుజిల్లా అధ్యక్షులు రాజు, ప్రకాశంజిల్లా అధ్యక్షులు నాగరాజు, జిల్లాకార్యదర్శి అవినాష్,నెల్లూరుజిల్లా అధ్యక్షులు ముని రెడ్డి,ఉమ్మడి అనంతపురంజిల్లా అధ్యక్షులు చరణ్, కర్నూల్ జిల్లా అధ్యక్షులు మణికంఠ, కడప కార్యదర్శి చెన్నకేశవ రెడ్డి, కడప నగర అధ్యక్షులు హరి, కార్యదర్శిసుమంత్, రోహిత్ పాల్గొన్నారు.

# సంక్రాంతి, పండగ సంబరాలో యోగి వేమన విశ్వవిద్యాలయం



కడపజనవరి 8 (తరణం విలేకరి) నేటి ఆధునిక యుగంలో పండుగలంటే ఒకరోజు సెలవు దినం అని భావించే చారవాణి యుగానికి, ఆధునిక పోకడలతో కనుమరుగవుతున్న సాంప్రదాయాలను సరికొత్తగా పరిచయం చేస్తూ అంబరాన్ని అంటేలా సంబరాలను, వాణిజ్య శాఖ రంగ రంగ వైభవంగా గురుకులం ప్రాంతంలో నిర్వహిస్తున్నది. యోగి వేమన విశ్వవిద్యాలయం యువకులకు మన గ్రామీణ సాంప్రదాయాలను నాటి ఆచార వ్యవహారాలను పరిచయం చేస్తూ వేడుకలకు సిద్ధమవుతుంది. సంక్రాంతి సందర్భంగా వివిధ పోటీలను ఉ ట్టికొట్టే సాంప్రదాపు పండుగ, ఉత్సాహంగా గాలిపటాలను వదిలే పండుగ, ముగ్గులను వేస్తూ, హరిదాసు కీర్తనలతో విశ్వవిద్యాలయం మారుమ్రోగనున్నది. మన సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనమైన వాటిని పరిచయం చేస్తూ, యోగి వేమన విశ్వ విద్యాలయం అంగరంగ వైభవంగా సంక్రాంతి సంబరాలను నిర్వహిస్తున్న వాణిజ్య శాఖ వారిని యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి, కులస చివులు, ప్రధానాచార్యులు అభినందించారు. విద్యార్థుల అందరూ కూడా ఎంతో సంతోషంగా ఉన్నారని, తాము మునుపెన్నడు ఇలాంటి పండుగ వాతావరణాన్ని ఆస్వాదించడం లేదని ఏంతో ఆనందగా వుందని ఉత్సాహంగా తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి వాణిజ్య శాఖ ముఖ్య అధ్యాపకురాలు ఆచార్య విజయభారతి ఆధ్వర్యంలో అధ్యాపకులు, పరిశోధులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతం కావడంలో తమవంతు కృషిని అందించారు.

# గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

-ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి నిరంతరంగా కష్టపడాలి.

-కడప నగరంలోని 26వ డివిజన్లో పెద్ద ఎత్తున కాంగ్రెస్ లోకి చేరికలు.

-కాంగ్రెస్ పార్టీ కడప నగరఅధ్యక్షులు విష్ణుప్రితమ్ రెడ్డి , కార్మిక విభాగం రాష్ట్రఅధ్యక్షులు చెప్పలి పుల్లయ్య.



కడప, చిన్న చౌక్, జనవరి -08-(తరణం విలేఖరి)-కడపనగరంలోని 26వ డివిజన్ (మాసాపేట)లో సోమవారం కాంగ్రెస్ పార్టీలోకి కార్మికవిభాగం రాష్ట్రఅధ్యక్షులు చెప్పలి పుల్లయ్య ఆధ్వర్యంలో వివిధపార్టీల కార్యకర్తలు సుమారు 50 కుటుంబాలవారు చేరడంజరిగింది. కాంగ్రెస్ పార్టీ నగరఅధ్యక్షులు విష్ణు ప్రీతమ్ రెడ్డి వారికి కండువావేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సి ఎం సొంతజిల్లాలో కాంగ్రెస్ పార్టీలోకి ఈ విధంగా ప్రజలుచేరడం, కార్యకర్తలు రావడం కాంగ్రెస్ పార్టీకి శుభపరిణామం అన్నారు.ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవందిశగా అడుగులు వేస్తున్నదన్నారు. వైసిపి అరాచకపాలన, టిడిపి చేతకానితనాన్ని చూసిన తర్వాత ప్రజలు కాంగ్రెస్ పార్టీని కోరుకుంటున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే సంక్షేమపాలన సాధ్యమని ప్రజలు నమ్ముతున్నారని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు.గడిచిన రెండు, మూడు నెలలనుండి నగరంలో ప్రజలు రోడ్లులేక తీవ్రఇబ్బందులు పడుతున్నారన్నారు. వ్యాపారస్తులయితే పెద్దఎత్తున నష్టాలు చవిచూడడం, షాపుల దగ్గరికి రోడ్లులేక నిర్మాణాలపేర్లతో వ్యాపారస్తులను వైసిపి ప్రభుత్వం ఇబ్బంది పెడుతున్నదన్నారు. కడపనగరం అభివృద్ధి చెందింది కాంగ్రెస్ పార్టీ హయాంలోనే అని ఆయన తెలియజేశారు.పార్టీలో చేరినవారిలో అరుణ్ కుమార్, రాజా, వీర, సన్నీ, శివ, విశ్వ, వినయ్, నరసింహ, శ్రీను, వంశీ, దీవెన్, అమీర్, ఆకాష్, లడ్డు, మౌల, వెంకట్, చందు, గంగాధర్, విక్కీ, శివకుమార్, పండు, ప్రవీణ్, ఆనంద్, సుబ్బమ్మ, సవరమ్మ, వెంకటసుబ్బమ్మ, వెంకటమ్మ, పద్మ, నూరు, ఆగ్నేషమ్మ ఉన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఆర్టీఐ చైర్మన్ లక్షుమయ్య,జిల్లా ఉపాధ్యక్షుడు మధురెడ్డి, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్రకార్యదర్శి సుబ్బారెడ్డి, జిల్లా అధ్యక్షుడు బాబు,బీసీ సెల్ అధ్యక్షుడు కుళ్లాయప్ప, హ్యూమన్ రైట్స్ జిల్లాకార్యదర్శి చంద్ర, టాక్సీ యూనియన్ స్టేట్ కోఆర్డినేటర్ హబీబుల్లా, నగర మహిళా అధ్యక్షురాలు లావణ్య, యూత్ కాంగ్రెస్ ఆర్టిఐ జిల్లా అధ్యక్షుడు మామిల్ల నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి కి వెళ్లి పింఛన్ పంపిణీ..



నెల్లూరు జనవరి 8(తరణం బ్యూరో )సైదాపురం మండలంలోని చాగణం గ్రామ సచివాలయం పరిధిలో నివసిస్తున్న సుబ్రమణ్యం అనే వ్యక్తికి ఆరోగ్యం బాగా లేకపోవడంతో తిరుపతిలోని బాలాజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.ఈ నేపధ్యంలో ఆయనకు మంజూరైన పింఛన్ ను వాలంటీర్లు కుమ్మరగుంట ధనుష్,కుమ్మరగుంట అఖిల్ లు కలిసి తిరుపతికి వెళ్ళి సుబ్రమణ్యంకు పింఛన్ మొత్తాన్ని అందజేసి వారి నిబద్దతను చాటుకున్నారు.

# బిసి 'ఎ' లో చేర్చే వరకు ఉద్యమిస్తాం

## తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర

శేరిలింగంపల్లి, జనవరి 08 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గం మణికొండ ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా సమాజంలో అన్ని రంగాలలో వెనుక బాటుకు లోనైనా 'సగర' కులాన్ని బీసీ 'ఎ' లో చేర్చే వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సగరజాతి ఉద్యమిస్తుందని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర అన్నారు. రంగారెడ్డి జిల్లా మణికొండ సగర సంఘం 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ, సంఘం నుతన కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం సంఘం అధ్యక్షులు దేవేందర్ సగర ఆధ్యక్షతన నిర్వహించిన సభలో శేఖర్ సగర మాట్లాడుతూ..సామాజిక చైతన్యం లోపించి ఆర్థికంగా, రాజకీయంగా సగరులు రాణించలేకపోయారని అన్నారు. భారత రాజ్యాంగ మౌళిక సూత్రాలను పరిగణలోకి తీసుకొని తెలంగాణ రాష్ట్రంలో ఆర్థికంగా అత్యంత వెనుకబాటుకు లోనైనా సగర కులాన్ని బీసీ 'ఎ' లో చేర్చాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. బిసి 'డి' లో ఉండటంతో రిజర్వేషన్లు లేక సగరులు విద్యా, ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమ సమాజ నిర్మాణమే లక్ష్యమని ప్రగల్బాలు పలికే నాయకులు, రాజకీయ పార్టీలు, ప్రభుత్వాలు సామాజిక కోణంలో సగర జాతికి అన్యాయమే చేస్తున్నారని ఆరోపించారు. పక్కనే ఉన్న కర్ణాటక, మహారాష్ట్ర, ఒరిస్సా రాష్ట్రాలతో పోలిస్తే తెలుగు రాష్ట్రాలలో సగరులు బీసీ 'డి' లో ఉండడం సబబు కాదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న సగరులను బీసీ 'డి' నుంచి 'ఎ' లోకి మార్చే వరకు తెలంగాణ సగర సంఘం రాష్ట్ర



వ్యాప్తంగా ఉద్యమాన్ని కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సగర జాతి మరింతగా చైతన్య వంతమై ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మణికొండ సగర సంఘం అధ్యక్షులు దేవేందర్ సగర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ అధ్యక్షులు బంగారు నరసింహ సగర, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాంచంద్రయ్య సగర, గ్రేటర్ హైదరాబాద్ యువజన సంఘం అధ్యక్షులు ఎర్రం శెట్టి సీతారాం సగర, సంఘం గౌరవాధ్యక్షులు మహాదేవ సగర, వెంకటేశ్వర్లు సగర, సలహాదారులు అశోక్ సగర, వెంకటేష్ సగర, ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ సగర, సంయుక్త కార్యదర్శి వెంకటేష్ సగర, కోశాధికారి గోపిసగర, మహిళా సంఘం అధ్యక్షురాలు రోజ సగర, ప్రధాన కార్యదర్శి సునిత సగర, ఫిలింనగర్ సగర సంగం అధ్యక్షులు ఈశ్వర్ సగర, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న..భేరి రామచందర్ యాదవ్



శేరిలింగంపల్లి, జనవరి 08 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని లింగంపల్లి డివిజన్ మసీద్ బండ లోని మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్ నివాసంలో ఆయన జన్మదిన వేడుకల్లో పాల్గొన్న బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్ కి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఈ ప్రాంత అభివృద్ధికి మీరు చేసిన సేవలు మరువలేనివి అని అన్నారు. మీరు ఇలాగే కలకాలం ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రిపోర్టర్ రామకృష్ణ గౌడ్, మారబోయిన రవికుమార్ యాదవ్, మారబోయిన సదానంద్ యాదవ్, బోయిని మహేష్ యాదవ్, విజయ్ యాదవ్, కిషోర్, సంతోష్, శ్రీశైలం యాదవ్, బిల్డర్ హరిబాబు యాదవ్, నరసింహ యాదవ్, అందెల సత్యనారాయణ యాదవ్, అందెల కుమార్ యాదవ్, రాయుడు, శ్రీ యాదవ్, పెద్ద రాజుల మధు, తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్, కొమిరిశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముత్యాల ముగ్గుల పోటీలు

శేరిలింగంపల్లి, జనవరి 08 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మియాపూర్ డివిజన్ పరిధిలో గల నీలిమ హైట్స్, హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలో గల ఇంజినీర్స్ ఎన్ క్లేవ్ 2 లో మహిళలకు ముత్యాల ముగ్గుల పోటీలు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్, కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నాము. ప్రతి కాలనీకి ప్రథమ, ద్వితీయ, తృతీయ ఐదు కన్సొలేషన్ ప్రోత్సాహక బహుమతులు అంద జేస్తున్నామని కొమిరిశెట్టి ఫౌండేషన్ చైర్మన్ కొమిరిశెట్టి సాయిబాబా, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు అందజేసిన అనంతరం సాయిబాబా రామస్వామి యాదవులు మాట్లాడుతూ..ఆరోగ్యాన్ని, పారిశుధ్యాన్ని, విజ్ఞానాన్ని మేళవించే సనాతన సాంప్రదాయమే ఇంటి ముందు ముగ్గులు వేయడం అని అన్నారు. ఈ ముగ్గులు అనేక రకాలు. ప్రతిరోజు ఇంటి పరిసరాలను పరిశుభ్ర పరిచి, గోమయంతో కళ్ళాపి చల్లి, బియ్యపు పిండితో రకరకాల రంగవల్లులను కళాత్మకంగా మహిళలు తీర్చిదిద్దుతారు. ముఖ్యంగా ధనుర్మాసంలో. ఈ బియ్యపు పిండి తినేందుకు చీమలుచేరి క్రిమి కీటకాలను లోపలికి రాకుండా కాపాడతాయి. అలాగే గోమయం వాసన వలన కూడా విషపూరితమైన కీటకాలు ఇంటి పరిసరాలలోకి రావు. దీని వలన పరిసరాలు పరిశుభ్రంగా ఉండటమే కాకుండా మానవులు ఆరోగ్యంగా ఉండేందుకు అవకాశం కలుగుతుంది. దీనితోపాటు చూడటానికి ఇంటి ముందు అందంగా కన్పిస్తాయి ముగ్గులు. ఈ ముగ్గులు వేసే ప్రక్రియలో మహిళలకు జరిగే వ్యాయామం వలన అనేక గర్భకోశ వ్యాధులు రాకుండా ఉండేందుకు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వైద్య నివేదికలు తెలుపుతున్నాయి అన్నారు. పట్టణీకరణ నేపథ్యంలో అపార్ట్ మెంట్ కల్చర్ బాగా పెరిగిన తరువాత మన ప్రాచీన సంస్కృతి సంప్రదాయాలు కనుమరుగవుతున్న ప్రస్తుత తరుణంలో మన సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్తు







తరానికి అందించడానికి మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీయడానికి ఈ పోటీలను నిర్వహిస్తున్నాం అని తెలిపారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతగా తాటిచర్ల వరలక్ష్మి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శ్రీనివాస్ యాదవ్, సీతారాం, స్థానిక మహిళా నాయకురాళ్ళు దుర్గ, మౌనిక, అనూష, మాధవి, మానస, తదితరులు పాల్గొన్నారు.

# 5, ప్రవేశాలకు గడువు పెంపు

## సాంఘిక సంక్షేమ గురుకుల ప్రిన్సిపాల్ వినోద్ సాదా వెల్లడి

నిర్మల్ జనవరి8



(తరణం బ్యూరో) సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి ప్రవేశాలకు దరఖాస్తుల గడువు ఈనెల 20వరకు పొడిగించినట్లు ప్రిన్సిపాల్ వినోద్ సాదా ఒక ప్రకటనలో తెలిపారు 2024 ,2025 గాను ఖాళీలు ఉన్నాయని అన్నారు అయితే విద్యార్థులు 4వ తరగతి చదువుతున్న వాళ్లు మాత్రమే అర్హులని అన్నారు గ్రామీణ ప్రాంత విద్యార్థులకు వారి తల్లిదండ్రుల ఆదాయం 1,50,000 లోపు పట్టణ ప్రాంతాల్లో 2 లక్షల లోపు ఆదాయం ఉండాలని తెలిపారు 2024 ఫిబ్రవరి 11న నిర్వహించే ప్రవేశ పరీక్షకు విద్యార్థులు 100 రూపాయల రుసుము చెల్లించి దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు దీనికోసం మీకు దగ్గరలో గల సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల, కళాశాలను సందర్శించి వివరాలను తెలుసుకోవాలని ప్రిన్సిపాల్ వినోద్ సాదా వివరించారు గడువు పెంపు వల్ల జనవరి 20వరకు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవచ్చని ఆసక్తి కలిగిన వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఎంట్రన్స్ పరీక్ష ఫిబ్రవరి 11 న ఉంటుందని ప్రిన్సిపాల్ వినోద్ సొధ వివరించారు

# అమీన్ పూర్ లో శ్రీరాముని అక్షింతలు పంపిణీ.

## .చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి





పఠాన్ చేరు, జనవరి 08 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోని అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని పెద్ద చెరువు శ్రీ హనుమాన్ దేవాలయం వద్ద శ్రీరాముడి దేవాలయ అక్షింతల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగ రెడ్డి. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, రుశవంత్ రెడ్డి, భక్తులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, తదితరులు, పాల్గొన్నారు.

# సమస్యలకు పరిష్కారం ప్రజా వాని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వన్



నిర్మల్ జనవరి 8(తరణం బ్యూరో)జిల్లాలో ప్రజాసమస్యల పరిష్కారం దిశగా నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ద్వారా 37 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని జిల్లా పాలనాదికారి ఆశిష్ సాంగ్వాన్. తెలిపారు. సోమవారం నిర్మల్ జిల్లాకలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 37 మంది అర్జిదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించారు ,సమస్యల పరిష్కారం కొరుతూ వచ్చే అర్జీదారుల ద్వారా వారి సమస్యలను గురించి తెలుసుకుంటు, తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు కిషోర్ కుమార్, ఫైజాన్ అహ్మద్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బాదనకుర్తిలో రాములోరి అక్షంతల పంపిణీ



ఖానాపూర్ జనవరి 8(,తరణం బ్యూరో) ఖానాపూర్ మండలంలోని భాదనకుర్తి గ్రామంలో అయోధ్య రామలూరి అక్షింతలు సోమవారం పంపిణీ చేశారు భక్తుషత్రాలతో భక్తి శ్రద్ధలతో మహిళలు మంగళ హారతులు చేకూని ఇంటింటా తిరిగి అయోధ్య అక్షరాలను అందించారు సీతారాముల కరుణాకటాక్షాలు ప్రతి ఇంటిలో కలగాలని కోరారు ఈ కార్యక్రమంలోగుంచేట్టి మురళి, అనిల్ పటేల్ బిజెవైఎం ఖానాపూర్ మండల ప్రధాన కార్యదర్శి.శణిగరపు శ్రవణ్ ఎంపీటీసీ, చుక్కా సురేందర్, బండి స్వామి గౌడ్, అరుణ్ గౌడ్, రొట్టె శ్రీనివాస్, దండే రాజేశ్వర్, లింగ గౌడ్ బాధనకుర్తి హిందూత్వ వధులు, బజరంగ్ దళ్ శాఖ, విశ్వహింధ్ పరిషత్ శాఖలు కూడ అయోధ్య అక్షింతల కార్యక్రమల్లో పాల్గొని విజయవంతం చేసారు

# ప్రజాపాలన లో కమీషనర్ తో కలిసి పాల్గొన్నా..చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి



పఠాన్ చేరు, జనవరి 08 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోని అమీన్ పుర్ మున్సిపల్ పరిధిలో వివిధ వార్డులలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొని, ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించిన అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగ రెడ్డి రెడ్డి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ జ్యోతి రెడ్డి, వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, కౌన్సిలర్లు ఎడ్ల సంధ్య రమేష్, 23వ వార్డ్ కౌన్సిలర్ మున్న, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శేఖర్, కాలప్ప, లింగం గౌడ్, భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రాజు హై స్కూల్ లో ముందస్తు సంక్రాంతి సంబరాలు



రాజంపేట. జనవరి 8 (తరణం ప్రతినిధి) రాజంపేట పట్టణ కేంద్రంలోని నూనెవారిపల్లి లో ఉన్నటువంటి రాజు హై స్కూల్ లో సోమవారం ప్రిన్సిపల్ రఘురామరాజు, సిఏఓ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. విద్యార్థుల సాంప్రదాయ వేషధారణలో పాల్గొని సంక్రాంతి పండగ యొక్క విశిష్టతను తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రఘురామరాజు మాట్లాడుతూ తెలుగు ప్రజలకు ఇష్టమైన పండుగ సంక్రాంతి అన్నారు. సిరులు కురిపించే సంక్రాంతి పండుగకు గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ఎంతో సంతోషంగా సంప్రదాయంగా జరుపుకోవాలని ఆనవాయితీగా వస్తుందన్నారు. విద్యార్థులు చదువుతోపాటు పండగల యొక్క విశిష్టతను తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం విద్యార్థులు పాల్గొన్నారు.

# హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ రోగి కి ఆర్థిక సహాయం

ఖానాపూర్ జనవరి 8(తరణం బ్యూరో)ఖానాపూర్ మండలం గోసంపల్లే గ్రామానికి చెందిన కడమంచి రాజేష్ కొద్ది రోజులుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న విషయం తెలిసికొని హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్వార సభ్యులు క్యాన్సర్ పేషెంట్ కి సోమవారం 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ నిరుపేద కుటుంబాలకు అండగా నిలవడానికికృషి చేస్తుందని అన్నారు ఎవరైనా దాతలు తమ జన్మదిన వివాహ వార్షికోత్సవ వేడుకలు సందర్భంగా మా ఫౌండేషన్ కి విరాళాలు అందిస్తే నిరుపేద కుటుంబాలకు అందజేస్తాం అని అన్నారు.ఎక్కడైనా నిస్సహాయ స్థితిలో ఉన్న పేదల వివరాలు ( 9494225754 ఈ నంబర్ కి) అందిస్తే వారికి ఫౌండేషన్ ద్వారా సహాయం చేయడానికి ముందుంటామని అన్నారు. కార్యక్రమంలో సభ్యులు వర్థెల్లి మహేష్(పి సి) తోంటికురి మణికంత, ఎలుముల శోభన్, శివ తదితరులు పాల్గొన్నారు

# అమీన్ పూర్ లో శ్రీరాముని అక్షింతలు పంపిణీ.

### .చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి



పఠాన్ చేరు, జనవరి 08 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోని అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని పెద్ద చెరువు శ్రీ హనుమాన్ దేవాలయం వద్ద శ్రీరాముడి దేవాలయ అక్షింతల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగ రెడ్డి. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, రుశవంత్ రెడ్డి, భక్తులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, తదితరులు, పాల్గొన్నారు

# నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం మేడా విజయ శేఖర్ రెడ్డి

### రాజంపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలన్నదే ఆయన ఆశయం
### మేడా బాబును విమర్శిస్తే సహించే ప్రసక్తే లేదు
### - మీడియా సమావేశంలో ఆగ్రహం వ్యక్తం చేసిన మేడా బాబు అనుచరులు




రాజంపేట.జనవరి.8 (తరణం ప్రతినిధి)తమ నాయకుడు మేడా విజయ శేఖర్ రెడ్డి (మేడా బాబు) మచ్చలేని నాయకుడని, వైయస్ జగన్మోహన్ రెడ్డి విధ్వంసకర, రాక్షస పాలన నుంచి ప్రజలకు విముక్తి కలిగించేందుకే మేడా బాబు తెలుగుదేశం పార్టీలోకి రావడం జరిగిందని అన్నారు. నందలూరు మండలం లేబాకు గ్రామానికి చెందిన కొందరు వైసీపీ కార్యకర్తలు పాత్రికేయుల సమావేశంలో మేడా బాబుపై చేసిన నిందలు, ఆరోపణలుపై స్పందిస్తూ సోమవారం రాజంపేట పట్టణం బైపాస్ లో ఉండే మేడా విజయ శేఖర్ రెడ్డి తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో తెలుగు యువత పట్టణ అధ్యక్షులు రాము యాదవ్, తెలుగు యువత అసెంబ్లీ ఉపాధ్యక్షులు చీనేపల్లి హరీష్ కుమార్, మహిళా నాయకురాలు కాలవ సంధ్య లు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2019 సార్వత్రిక ఎన్నికలలో మేడా మల్లిఖార్జున రెడ్డి వద్ద నుంచి మేడా బాబు రూ 2 కోట్లు తీసుకొని వైకాపా విజయానికి కృషి చేసినట్లు ఆరోపించారు దమ్ముంటే శ్రీ కాణిపాక వినాయక ఆలయంలో ప్రమాణం చేయాలని అన్నారు. తమ నాయకుడు మేడా బాబు ప్రమాణం చేయడానికి సదా సిద్ధంగా ఉన్నారని తెలిపారు. నిరాధార ఆరోపణలు చేస్తే సహించమని అన్నారు. మల్లిఖార్జున రెడ్డి తొత్తులు ఆయన విసిరే ఎంగిలి మెతుకులకు ఆశపడి నిజాయితీపరుడు, నిస్వార్థ నాయకుడు ఐన మేడా బాబును దూషించడమే లక్ష్యంగా పని చేస్తున్నవారు ఆరోపించే ముందు ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. లేబాక గ్రామం పచ్చని పొలాలతో సశ్య శ్యామలంగా ఉంటూ మంచి మనుషులతో ప్రశాంతంగా ఉంటుందని, కొందరు చిల్లర నాయకుల వలన ఆ ప్రాంతానికే మచ్చ వస్తుందని అభిప్రాయపడ్డారు. పూటకో పార్టీ మారే వారు కూడా నిజాయితీ, నిబద్ధత కలిగిన తమ నాయకుడిని విమర్శించడం హాస్యాస్పదమని అన్నారు. మేడా బాబును విమర్శించే స్థాయి వారిది కాదని, స్థాయికి మించి వ్యవహరిస్తే మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాటుకులు బద్దిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, చుక్క వెంకటేశ్వర్లు, గుగ్గిళ్ళ సుబ్బరాయుడు, ఆముదాల రామస్వామి, దేవిశెట్టి లక్ష్మీనారాయణ, నందలూరు పూర్ణ, మైనార్టీ నాయకులు అల్లి, ఎల్లంరాజుపల్లి శ్రీనివాసులరెడ్డి, టిడిపి దళిత నాయకులు మంగళపూరి కొండయ్య,కోనాపురం రెడ్డయ్య, తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# జగన్ రెడ్డి పాలనలో రైతుకు ఉరి., ఇరిగేషన్ బలి..

### చీకటిలో యువత భవిత
### సంక్షోభంలో రాష్ట్రం
### బత్యాల



రాజంపేట.జనవరి.8 (తరణం ప్రతినిధి)రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో రైతుకు ఉరి తాళ్లు మాత్రమే మిగిలాయని, ఇరిగేషన్ వ్యవస్థను పూర్తిగా బలిగొన్నారని.. ఒక నాయకుడి వలన ఒక రాష్ట్రం, ఒక తరం, కోట్ల మంది ప్రజలు ఇంతలా నష్టపోయిన సందర్భం దేశంలో మరెక్కడా లేదని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జి భత్యాల చెంగల రాయుడు అన్నారు. సోమవారం బత్యాల భవన్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో జగన్ రెడ్డి సైకో పాలనపై దుయ్యబట్టారు. ఈ సందర్భంగా బత్యాల చంగల్ రాయుడు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో వ్యవసాయ శాఖను మూసి వేశారని, ఉద్యాన శాఖ రైతు రోడ్డున పడ్డారని, ధాన్యం రైతు దగాపడ్డారని ఆరోపించారు. పచ్చని రాష్ట్రంలో రోజుకు ముగ్గురు రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, దేశంలోనే కవులు రైతుల ఆత్మహత్యలలో ఆంధ్రప్రదేశ్ రెండవ స్థానంలో ఉందని, రైతుల ఆత్మహత్యలలో మూడవ స్థానంలోనూ, రైతు అప్పులలో మొదటి స్థానంలో ఉందని అన్నారు. ధాన్యం కొనేవారు లేరని, డ్రిప్ సబ్సిడీలు రావని, మద్దతు ధర మాటే లేదని, ఇది రైతు దగా ప్రభుత్వమని అన్నారు. జగన్ రెడ్డి రివర్స్ టెండర్ల పేరుతో ఇరిగేషన్ ను నాశనం చేశాడని ఆరోపించారు. పట్టిసీమను పాతిపెట్టాడని, పోలవరాన్ని గోదావరిలో కలిపాడని, జగన్ రెడ్డికి సాగు కష్టం, నీటి విలువ తెలియదని విమర్శించారు. జగన్ రెడ్డి పాలనలో ప్రధాన బాధితులు యువతేనని, డీఎస్సీకు దిక్కు లేదని, పోలీసు ఉద్యోగాలు భర్తీ కాలేదని, టిడిపి ప్రభుత్వం పెట్టుబడులు, పరిశ్రమలు తెస్తే జగన్ రెడ్డి ప్రభుత్వం టెర్రరిజం తెచ్చి వాటిని తరిమేశాడని అన్నారు. ఇది సంక్షేమ రాష్ట్రం అని చెప్పుకుంటున్న జగన్ రెడ్డి ప్రభుత్వం అన్నా క్యాంటీన్, పండుగ కానుక, పెళ్ళికానుక, చంద్రన్న భీమా, బెస్ట్ అవైలబుల్ పాఠశాలలు, ఫీజు రియంబర్స్మెంట్, రైతు సబ్సిడీలు, బీసీ, దళిత పథకాలు పూర్తిగా ఎత్తివేసి రాష్ట్రాన్ని సంక్షోభంలో నెట్టివేశారని అన్నారు. రాష్ట్రం తిరిగి స్వర్ణాంధ్రప్రదేశ్గా మారాలన్నా, రైతులు, యువత, దళితులు, బీసీలు, మైనారిటీలు, అన్ని వర్గాల ప్రజలు అభ్యుదయం పొందాలన్నా తిరిగి చంద్రబాబు నాయుడు అధికారంలోకి రావాలని రాష్ట్ర ప్రజలు ముక్తకంఠంతో పలికి వేచి చూస్తున్నారని తెలియజేశారు.

# ఘనంగా టిడిపి నాయకులు నాగూర్ వలి జన్మదిన వేడుకలు.

### శుభాకాంక్షలు తెలిపిన నేతలు, అభిమానులు.



మదనపల్లె జనవరి 8, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :టిడిపి నాయకులు నాగూర్ వలి జన్మదిన వేడుకలు స్థానిక బెంగళూరు బస్టాండ్ టిడిపి కార్యాలయంలో ఘనంగా జరిగాయి. సోమవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి సుగవాసి సుబ్రహ్మణ్యం, మాజీ శాసన సభ్యులు టిడిపి నాయకులు షాజహాన్ భాష లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిదులను దుశ్యాలువ, గజమాల తో పాటు పుష్ప గుచ్ఛం అందించి సన్మానించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సమక్షంలో ఆయన కేక్ కట్ చేశారు. ఇందులో భాగంగా సుగవాసి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ నాగూర్ వలి అందరితో కలివిడిగా ఉండే మనస్తత్వంతో నాయకుడిగా మరింత ఉజ్వల భవిష్యత్తును అందుకోవాలని ఆకాంక్షించారు. మరెన్నో పుట్టిన రోజు వేడుకలు చేసుకోవాలని కోరుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ సోదర సమానుడైన నాగూర్ వల్లికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అతనికి భగవంతుడి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరుపు కోవాలన్నారు. అనంతరం నాగూర్ వలి మాట్లాడుతూ తన పుట్టినరోజు ను అభిమానులు మధ్యలో జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. రాజకీయాల్లో ఎదగాలని ఆకాంక్ష ఉన్నవారికి మార్గదర్శి గా నడిపించే నాయకుడు మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా అని చెప్పారు. త్వరలో జరిగే ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ బలోపేతానికి, ఎంపీ, ఎమ్మెల్యే ల గెలుపు కు తనవంతు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అభిమానులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రానున్నది టీడీపీ పాలన 30వేల మెజారిటీతో గెలవబోతున్నాం

### : పుత్తా





:కమలాపురం, జనవరి 8( తరణం విలేకరి)రానున్న ఎన్నికల్లో మెజారిటీ స్థానాలతో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నర సింహారెడ్డి అన్నారు. సోమవారం వల్లూరు మండ లంలో టిడిపి నూతన కార్యాల యాన్ని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి ప్రారం బించారు. ఈ సందర్భంగా పుత్తా నరసింహారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో టిడిపి బలంగా పుంజుకుందని ఏగ్రామానికి వెళ్ళినా వందల కుటుంబాలు టిడిపిలోకివల్లూరులో పార్టీ కార్యాలయం ప్రారంభంవస్తున్నాయన్నారు. రాష్ట్రంలో అత్యధిక మెజారిటీతో టిడిపి ప్రభుత్వం రాబోతోందన్నారు. కడవ జిల్లాలో కూడా మెజారిటీ స్థానాలను కైవసం చేసుకోబోతున్నని కమలాపురం స్థానాన్ని 30వేల మెజారిటీతో గెలవబోతున్నామన్నారు. ప్రజలంతా టిడిపి వైపె చూస్తున్నారన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ పథకాలలో ప్రధానమైన మహాళక్ష్మి పథకం కింద మహిళలకు టీడీపీ అధినేత చంద్రబాబు పెద్ద పీట వేశారని అన్నారు. ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం, సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు, 18 ఏళ్లు నిండిన మహిళలకు నెలకు రూ.1500లు అందిస్తారని చెప్పారు. నిరుద్యోగులకు ఉపాధి, నిరుద్యోగభృతి రూ.3 వేలు అందిస్తారని చెప్పారు. బడికి వెళ్లే పిల్లలకు ఇంటిలో ఎంత మంది ఉంటే అంత మందికి సంవత్సరానికి రూ.15వేలు అందిస్తారని చెప్పారు. అభివృద్ధి సంక్షేమం కోసంటీడీపీని గెలిపించి, చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. వైసీపీ పాలనలో రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలు చిన్నాభిన్నం అయ్యాయని దీంతో సమాజంలోని అన్నివర్గాల ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారని అన్నారు వైసీపీ ఐదేళ్ల పాలనలో ప్రభుత్వ రంగ సంస్థలను చిన్నాభిన్నం చేసి ప్రజా ధనాన్ని లూటీ చేశారన్నారు. దీంతో రాష్ట్ర ప్రగతి 30 ఏళ్లు వెనక్కి పోయింద న్నారు. రాష్ట్రం తిరిగి గాడిలో పడాలంటే చంద్రబాబు నాయకత్వమే శరణ్యమని పారిశ్రామిక ప్రగతి కోసం ముందు చూపుతో ప్రణాళికలు రూపొందించి ఆ దిశగా చర్యలు తీసుకునే సత్తా బాబుకే ఉందన్నారు. కావున వచ్చే ఎన్నికల్లో బాబు నాయకత్వాన్ని రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రారంభం కార్యక్రమంలో యువ నాయకుడు పుత్తా లక్ష్మీరెడ్డి, నాగేశ్వ రెడ్డి, స్థానిక నేతలు పాల్గొన్నారు.

# ఏపీ మోడల్ స్కూల్లో సంక్రాంతి సంబరాలు



లక్కిరెడ్డిపల్లి, జనవరి 8 తరణం విలేఖరిమండలంలోని ఏపీ మోడల్ స్కూల్లో ముందస్తు సంక్రాంతి పండగ సందర్భంగా సోమవారం ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కోమటిరెడ్డి శివశంకర్ రెడ్డి కేక్ కట్ చేసి ఉపాధ్యాయులకు విద్యార్థులకు పంచిపెట్టారు విద్యార్థులు సంబరాలు చేసుకున్నారు పాఠశాల లో ఏకలవ్య ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ముగ్గులు పోటీలు నిర్వహించారు సంక్రాంతి సాంప్రదాయ పద్ధతిలో ముగ్గులు వేసిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు . అనంతరం సంక్రాంతి భోగి మంటలు కోలాటం నృత్య ప్రదర్శనలు నిర్వహించారు అనంతరం చెట్లకుప్ప భోగి మంటలు తో విద్యార్థులు సంబరాలు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ నాగయ్య రాజకుమార్, సుజాత విజయ కుమారి విజయ ,సుధాకర్, నిత్య పూజయ్య , శ్రీనివాసులు ప్రసాదు,జమ్రుద్వేగం సుమియాఖాటున్, భారతి శ్రీకళ,అరుణకుమారి , సుధీర్ కుమార్ పిడి సోమశేఖర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# విజయభారతి కరస్పాండెంట్ సేతు ను మర్యాద పూర్వకంగా కలిసిన సుగవాసి సుబ్రహ్మణ్యం.



మదనపల్లె జనవరి 8, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లె పట్టణం సొసైటీ కాలనీ లో విజయభారతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు కరస్పాండెంట్ డాక్టర్ ఎన్. సేతు ను తెలుగుదేశం పార్టీ రాజంపేట ఎంపీ అభ్యర్థి సుగవాసి సుబ్రహ్మణ్యం మర్యాద పూర్వకంగా కలిశారు. సోమవారం అయన పట్టణం లో జరిగిన వివిధ కార్యక్రమాల్లో పాల్గొనడం తో పాటు పలువురు వ్యక్తులను కలుసుకోవడం జరిగింది. ఇందులో భాగంగా అయన డాక్టర్ ఎన్ సేతు ను తమ పార్టీ నాయకులతో కలసి విజయభారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి సుగవాసి సుబ్రహ్మణ్యం ను డాక్టర్ ఎన్ సేతు సాదరంగా ఆహ్వానిస్తూ దుశ్యాలువ గజమాల తో సన్మా నించారు. అలాగే కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవారి చిత్ర పటాన్ని బహుకరించడం జరిగింది. కొంత సమయం డాక్టర్ ఎన్ సేతు తో మాట్లాడిన అనంతరం అయన మరో కార్యక్రమానికి వెళ్లారు. రానున్న ఎన్నికలు నేపథ్యంలో ఎంపీ అభ్యర్థి గా విజయ అవకాశాలు మెరుగు పరచుకోవడానికి, మద్దతు కోసం గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు.

09.01_Thur-Tharanam 1-8.qxd 1/8/2024 7:20 PM Page 7



# ఎమ్మెల్యేని విమర్శించే స్థాయి మేడా విజయ శేఖర్ రెడ్డికి లేదు



సిద్ధవటం జనవరి 8(తరణం విలేఖరి) రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి ని విమర్శించే స్థాయి, అర్హత మేడా విజయ శేఖర్ రెడ్డి కి లేదని సిద్దవటం వైసీపీ కన్వీనర్ సింగం నీలకంఠా రెడ్డి, జెడ్పీటీసి సభ్యులు శ్రీకాంత్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏకుల రాజేశ్వరి రెడ్డి లు అన్నారు ఆదివారం వారు విలేఖరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి ప్రజల కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు, ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారికి ఆర్థిక సహాయం చేసిన మహోన్నత వ్యక్తి అని అలాంటి వ్యక్తిని మేడా విజయ శేఖర్ రెడ్డి విమర్శించడం దుర్మార్గమైన చర్య అని అన్నారు ఎమ్మెల్యే తమ బంధువుని విజయ శేఖర్ రెడ్డిని చేరదీస్తే భూకబ్జాలు, అరాచకాలు,చేస్తుంటే అది తప్పని మందలించినందుకు పార్టీని వీడి ఎమ్మెల్యేని విమర్శించడం చాలా దారుణం ఉన్నారు 15 సంవత్సరాలుగా ఏకదటిగా రాజకీయం చేస్తున్నారంటూ అది ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి యొక్క గొప్పతనము అన్నారు అన్నా మేము ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాము సహాయం చేయండి అని ఎవరైనా వస్తే వెంటనే వారికి ఆర్థిక సహాయం అందించే మనసున్న మహారాజులు మేడా మల్లికార్జున రెడ్డి మేడా రఘునాథ్ రెడ్డి మేడా మధుసూదన్ రెడ్డి లు అన్నారు. ఇకపై ఎమ్మెల్యే పైఎటువంటి విమర్శలు చేసినా సహించేది లేదని హెచ్చరించారు కార్యక్రమంలో మండల కో- ఆప్షన్ సభ్యులు సయ్యద్ సయ్యద్ నూర్, వైసీపీ నాయకులు పాటూరు శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అలకరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



సిద్ధవటం జనవరి 8(తరణం విలేఖరి) కడప నగరంలో నాబార్డ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నాబార్డ్ గ్రామీణ మేళా సాంస్కృతిక కార్యక్రమాలలో సిద్దవటం శ్రీ సాయి హై స్కూల్ విద్యార్థినులు పాల్గొని అద్భుతమైన నృత్య ప్రదర్శనలు ఇచ్చి ఆహుతులను అలరింపజేశారని నాబార్డ్ అధికారులు తెలియజేశారు. పాఠశాల యాజమాన్యాన్ని నాబార్డ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ విజయ్ విహారి అభినందించి మెమొంటో తో సత్కరించారు.

# అగస్తేశ్వరాలయాన్ని సందర్శించిన సూర్య శర్మ సిద్ధాంతి



కమలాపురం, జనవరి 8(కరణం విలేకరి)కడప జిల్లా, కమలాపురం నియోజక వర్గం ,చదిపరాళ్ళ గ్రామంలో వెలసి ఉన్న అత్యంత ప్రాచీనమైన అగస్తేశ్వరాలయాన్ని రాజమండ్రికి చెందిన సూర్యశర్మ సిద్ధాంతి సోమవారం సందర్శించి పరమేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు,ఆయనతో పాటు ఆయన శిష్యులు మరో నలుగురు ఆలయాన్ని సందర్శించారు.ఈ సందర్భముగా ఆలయ అర్చకులు ,కమిటీ సభ్యులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు.

# వేదాస్ స్కూల్ లో ముందస్తు సంక్రాంతి వేడుకలు




కమలాపురం, జనవరి 8(తరణం విలేకరి)కమలాపురం నియోజకవర్గం, వల్లూరు మండలం టి.జి.పల్లి వద్ద ఉన్న వేదాస్ పబ్లిక్ స్కూల్ నందు ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, విద్యార్థినీ,విద్యార్థులు సంప్రదాయ దుస్తులలో , పిల్లలు వివిధ వేషధారణలతో అలరించగా , పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ధీరజ్ ,వైస్ చైర్మన్ దిలీప్ కుమార్ రెడ్డిలు సంక్రాంతి పండుగ విశిష్టతను పిల్లలకి వివరించారు.

# యువత క్రీడల్లో రాణించాలి

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవం లో టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు

సిద్ధవటం జనవరి 8(తరణం విలేఖరి) దిగువపేట గ్రామంలో సంక్రాంతి సంబరాలలో భాగంగా క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేయగా,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఉత్సాహంతో క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొని ప్రతిభను కనపరచడం అభినందనీయమని,క్రీడలతోనే మానసిక ఉల్లాసం ఏర్పడుతుందన్నారు.అంతకుముందు పెద్ద ఎత్తున బాణసంచా పేలుస్తూ, బ్యాండ్ వాయిద్యాల మధ్య పూల వర్షం కురిపిస్తూ దారి పొడవునా జగన్ మోహన్ రాజు గారికి ఘన స్వాగతం పలికిన యువత మరియు నాయకులు.ఈ కార్యక్రమంలో టిడిపి సిద్దవటం మండల పార్టీ అధ్యక్షులు జ్యోతి మోహన్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ దశరథరామ నాయుడు,మాజీ జెడ్పిటిసి చలమయ్య యాదవ్, ఒంటిమిట్ట మాజీ ఎంపీపీ లక్ష్మీనారాయణ నాయుడు,మండల యువ నాయకులు రాజా నాయుడు,మండల బీసీ నాయకులు గాలి సుబ్బయ్య, మాజీ జెడ్పిటిసి లక్ష్మీదేవి, మాజీ మహిళా అధ్యక్షురాలు సువార్తమ్మ,పార్లమెంట్ కార్యదర్శి శ్రీనివాసులు నాయుడు,పార్లమెంట్ కార్య నిర్వాహక కార్యదర్శి నాగమునిరెడ్డి,మాజీ సర్పంచ్ శీను యాదవ్,మాజీ ఎంపీటీసీ రాజేంద్రప్రసాద్, టోర్నమెంట్ ఆర్గనైజర్ పవన్ కుమార్,క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# వైకాపా అరాచకాలు పరాకాష్టకు చేరాయి..

## పోలీస్ స్టేషన్లో టిడిపి కార్యకర్తను నగ్నంగా తిప్పడాన్ని ఖండించిన నాయకులు. మదనపల్లె జిల్లా కేసులో కోర్టు కు హాజరైన జేఏసీ నేతలు.

మదనపల్లె జనవరి 8, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లె జిల్లా కేసులో సోమవారం జేఏసీ నేతలు కోర్టు కు హాజరయ్యారు. ఇందులో రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి అర్జె. వెంకటేష్, టిడిపి బిసి సెల్ జిల్లా అధ్యక్షులు సురేంద్ర యాదవ్, రాష్ట్ర బిసి సెల్ అధికార ప్రతినిధి గుత్తి కొండ త్యాగ రాజు, తెలుగు రైతు రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి రాటకొండ మధుబాబు, దేరంగుల నారాయణ, మనోహర్ రెడ్డి తో పాటు పలువురు హాజరైయ్యారు. ఈ సందర్భంగా అర్జె వెంకటేష్ మాట్లాడుతూ త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో రాష్ట్రంలో అరాచక పాలనకు ప్రజలు తెర ధించనున్నారని పేర్కొన్నారు. తెలుగుదేశం జనసేన ఉమ్మడి ప్రభుత్వంలో మదనపల్లి జిల్లా కార్యరూపం దాల్చుతుందని స్పష్టం చేశారు. మదనపల్లి జిల్లా ప్రజల చిరకాల స్వప్నం సాకారం కాబోతుందని ప్రకటించారు. అనంతపురం జిల్లా లో చంద్రమోహన్ అనే తెలుగుదేశం కార్యకర్తను పోలీస్ స్టేషన్లో నగ్నంగా ఊరేగించడాన్ని తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో అధికార వైకాపా అరాచకాలు పరాకాష్టకు చేరాయనడానికి ఇలాంటి సంఘటనలే అద్దం పడతాయని గుర్తు చేశారు. ఇందుకు వైకాపా మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. బాధిత కుటుంబానికి టిడిపి అండగా ఉంటుందని భరోసా కల్పించారు.




# బెల్టులు, బ్యాడ్జీలు సరఫరా కొరకు దరఖాస్తుల ఆహ్వానం

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి- జి.శ్రీదేవి

కడప, జనవరి 8 :(తరణం ప్రతినిధి )కడప జిల్లా కోర్టుతో పాటు జిల్లాలోని అన్ని కోర్టులలో క్లాస్-4 ఉద్యోగుల కోసం బెల్టులు, బ్యాడ్జీలు సరఫరా చేయు నిమిత్తం ఆసక్తి గల సరఫరా దారుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. శ్రీదేవి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సప్లై రంగంలో అర్హతలు, అనుభవం కలిగిన వారు 2024 జనవరి 20వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు తమ దరఖాస్తుల సీల్డు కొటేషన్లను జిల్లా ప్రధాన న్యాయమూర్తి, కడప వారి కార్యాలయంలో నేరుగా గానీ, djcud@nic.in ఈ.మెయిల్ :ద్వారా సమర్పించవలెనని తెలియజేశారు. సరఫరా చేయవలసిన యూనిఫామ్ వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.1. రెడ్ కలర్ క్రాస్ బెల్ట్ విత్ వెస్ట్ బెల్ట్.2. రెడ్ కలర్ టర్బన్ విత్ గోల్డ్ పట్టీ.3. గ్రీన్ కలర్ క్రాస్ బెల్ట్.4. దఫేదార్ బ్యాడ్జెస్ ఫర్ రెడ్ క్రాస్ బెల్ట్.5. బ్యాడ్జెస్ ఫర్ గ్రీన్ కలర్ క్రాస్ బెల్ట్.టెండర్లకు సంబంధించి పూర్తి వివరాల కోసం జిల్లా ప్రధాన కోర్టు, కడప వెబ్ సైట్ ద్వారా గానీ, ఈ.మెయిల్ :నందు గానీ సంప్రదించాలన్నారు. టెండరు నిర్వహణ ప్రక్రియ నిబంధనలు, షరతులకు లోబడి జరుగుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆ ప్రకటనలో తెలిపారు.

# రాబోయే ఎన్నికల్లో రామ్ కుమార్ ఎమ్మెల్యేగా గెలిపించండి..

## వైసిపి మండల అధ్యక్షులు మన్నారపు రవికుమార్ యాదవ్

నెల్లూరు జనవరి 8(తరణం బ్యూరో రాబోవు ఎన్నికల్లో వెంకటగిరినుండి నేదురుమల్లి రాంకుమార్ రెడ్డిని గెలిపించాలని,ఆ తరువాత మంత్రిగా అందరూ చూడాలని వైకాపా మండల అధ్యక్షుడు మన్నారపు రవికుమార్ కోరారు.వైకాపా జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు సైదాపురంలో ఆ పార్టీ అద్వర్యంలో ఘనంగా జరిగాయి.వెంకటగిరి నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త మరియు పార్టీ జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు సైదాపురంలో ఘనంగా జరిగాయి.స్థానిక సొసైటీ అధ్యక్షుడు శివకుమార్, మండల కన్వీనర్ మన్నారపు రవికుమార్ అద్వర్యంలో నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.అనంతరం సిద్దలకోనలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ మండల కన్వీనర్ మన్నారపు రవికుమార్ మాట్లాడుతూ...రాబోవు ఎన్నికల్లో వెంకటగిరి నియోజకవర్గంనుండి నేదురుమల్లి రాంకుమార్ రెడ్డిని అదిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఎమ్మెల్యే అయిన వెంటనే మంత్రిగా నేదురుమల్లిని అందరం చూస్తామని,ప్రతి ఒక్కరూ ఎన్నికల్లో కష్టపడి పనిచేయాలని ఆయన వివరించారు.ఇంకా మరికొందరు నాయకులు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సర్పంచి శారద,నాయకులు శ్రీనివాసరాజు,మాలకొండారెడ్డి,సుబ్బారెడ్డి,ప్రసాద్ రాజు,చంద్రారెడ్డి,వివేక్ రెడ్డి,శంకర్ రెడ్డి,మోహన్ రావు,శేఖర్ నాయుడు,ఈశ్వరయ్య,యోగి తదితరులు పాల్గొన్నారు.



# బాంక్ ఉద్యోగి రాముడుకు నివాళులర్పించిన జనసేన నేత

## అతికారి కృష్ణ

సిద్ధవటం జనవరి 8 (పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి )మండల కేంద్రమైన సిద్దవటంలో నివాసమున్న స్టేట్ బ్యాంక్ ఉద్యోగి రాముడు అనారోగ్యాలతో మృతి చెందాడు విషయం తెలుసుకొని పార్థీవదేహానికి శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించిన రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు అతి కారి కృష్ణ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,భాకరాపేట స్టేట్ బ్యాంకు నందు విధులు నిర్వహిస్తూ,అనారోగ్యంతో మృతి చెందడం చాలా బాధాకరమని వారి కుటుంబానికి భగవంతుడు మనో ధైర్యం ఇవ్వాలని ఆయన అన్నారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి ఓబులయ్య ఉమ్మడి కడప జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కుప్పాల వెంకటసుబ్బయ్య మరియు మైనార్టీ సోదరులు గ్రామస్తులు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు



# జగనన్నకు చెబుదాం అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

### జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్

అన్నమయ్య జనవరి 8 (తరణం బ్యూరో) అన్నమయ్య జిల్లా కేంద్రంలోని స్థానిక కలెక్టరేట్లో నిర్వహించిన జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమంలో స్వీకరించిన అర్జీలకు కాలపరితిలోగా నాణ్యమైన పరిష్కారం చూపాలని జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని స్పందన హాలు నందు... ప్రజా ఫిర్యాదుల స్వీకరణ జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జేసి ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్వో సత్యనారాయణ, ఎస్డిసి శ్రీలేఖలు ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ.... పిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. నిర్ణీత గడువులోపు అర్జీదారుడు సంతృప్తిచెందేలా అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తులు, బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా సంతృప్తి స్థాయి పెరిగేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారులనుండి వారు అర్జీలను స్వీకరించారు. లిస్పందన ద్వారా.. ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని...గుర్రంకొండ మండలం నడిమికండ్రిగకు చెందిన పి.రెడ్డప్ప.... పేదవాడినైన తనకు వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేసే ఆదుకోవాలని జాయింట్ కలెక్టరుకు అర్జీ సమర్పించారు.సంబేపల్లి మండలం శెట్టిపల్లిమజరా పరకలబండబిడికి కి చెందిన



ఎం.ఆదినారాయణ నాయక్ విచారణ చేసి తమ పొలం దారి సమస్య పరిష్కరించవలసిందిగా కోరుతూ జాయింట్ కలెక్టరుకు అర్జీ సమర్పించారు. గాలివీడు మండలం అరవీడుకు చెందిన ఏ కృష్ణమూర్తి తాను వ్యవసాయం ఆధారంగా జీవిస్తున్నానని ఆవుల కొనుగోలుకు సబ్సిడీ రుణం మంజూరు చేయించవలసిందిగా జాయింట్ కలెక్టరుకు అర్జీ సమర్పించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నాచెబుదాం

# పార్థివదేహానికి ఎమ్మెల్యే నివాళి



కమలాపురం, జనవరి 8(తరణం విలేకరి)కడప జిల్లా కమలాపురం నియోజకవర్గం నల్లింగాయపల్లి వైసిపి నాయకుడు రామలక్ష్మణ రెడ్డి కుమారుడు దివాకర్ రెడ్డి స్వర్గస్తులయ్యా రని, ఎమ్మెల్యే రవీంద్ర నాథ్ రెడ్డి నల్లింగాయ పల్లి లోని వారి స్వగృహానికి వెళ్ళి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఆయన వెంట జెడ్పీటీసీ సుమిత్రా రాజశేఖర్ రెడ్డి, స్థానిక వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# అర్జీల పట్ల వెంటనే స్పందించాలి..

### -జేసీ జి.గణేష్ కుమార్



కడప, జనవరి 9( తరణం బ్యూరో) : స్పందన కార్యక్రమం ద్వారా వచ్చే అర్జీలకు వెంటనే స్పందించి... అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ జి.గణేష్ కుమార్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని స్పందన హాలు నందు.. ప్రజా ఫిర్యాదుల స్వీకరణ స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జేసీ గణేష్ కుమార్ గణేష్ కుమార్ తోపాటు.. డ్వామా పీడి యదుభూషన్ రెడ్డి, ఐసీడీఎస్ పీడి శ్రీలక్ష్మి, డిప్యూటీ కలెక్టర్ ప్రత్యుష హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ... ఫిర్యాదులకు అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులను నట్టేట ముంచిన వైసిపి ప్రభుత్వం

### ఉపయోగంలేని రైతు భరోసా కేంద్రాలు ఎందుకు.?
### టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి
### జగన్ మోహన్ రాజు

రాజంపేట.జనవరి. 8 (తరణం ప్రతినిధి)గత టిడిపి ప్రభుత్వంలో రైతులకు సబ్సిడీ ద్వారాను, ఉచితంగాను ప్రత్యామ్నాయ పంటలైన ఉలవలు, అలసందలు, పెసలు, మినుములు వంటివి ప్రతి రైతుకు అందించేవారని, ప్రస్తుతం వైసిపి ప్రభుత్వంలో ఆపరిస్థితి కనుమరుగైపోయిందని, ఈ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచిందని తన క్యాంపు కార్యాలయం నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో టిడిపి రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు ఆరోపించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయానికి సంబంధించి అప్పటి ప్రభుత్వం రైతులకు సబ్సిడీ ద్వారాను, ఉచితంగాను సూక్ష్మధాతువు ఎరువులు, జింకు, బోరాను, జిప్సం వంటివి అందేవని, ప్రస్తుతం ఆ పరిస్థితిలేదన్నారు.ఉద్యాన పంటల సాగు, రైతుల పరిస్థితి ప్రస్తుత ప్రభుత్వంలో దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత టిడిపి ప్రభుత్వంలో మామిడి తోటలలో పునరుద్ధరణ, కలుపుతీతలో భాగంగా ఉద్యాన రైతులకు ఒక హెక్టార్ కు రూ 17000 చొప్పున నగదును జమ చేయడంతో పాటు రైతులకు కావాల్సిన కత్తెరలు, రంపాలు వంటివి అందజేసామని, వైసిపి ప్రభుత్వంలో రైతు ఎంత మొరపెట్టుకున్నా ఆ స్కీములు లేకుండా చేసిన ప్రభుత్వం ప్రస్తుత వైసిపి ప్రభుత్వేమన్నారు.వ్యవసాయ సంబంధిత పంటల సాగు నమోదు ఆధారంగా రైతులు నష్టపోతున్న పంటలకు సరిపడా సబ్సిడీ గానీ ఇన్సూరెన్స్ కానీ సక్రమంగా అందిన దాఖలాలు లేవని తెలియజేశారు. గత ప్రభుత్వాలలో గ్రామ యూనిట్ ఆధారంగా రైతుకు ఇన్సూరెన్స్ అందజేశామని, ప్రస్తుతం వాతావరణ బీమా ద్వారా రైతుకు పూర్తిస్థాయిలో నష్టం తప్ప లాభం లేదన్నారు. ఉద్యాన పంటల సాగులో భాగంగా ఒక్క మామిడి కాకుండా బొప్పాయి, అరటితో పాటు కూరగాయల సాగు, పూల తోటల




సాగుకు ప్రభుత్వ ప్రోత్సాహం గత ప్రభుత్వాలలో అందేదని, రైతన్న అప్పు లేకుండా సాగు చేసుకునేవాడని, ప్రస్తుతం ప్రతిరూపాయి రైతు పెట్టుబడి పెట్టుకొని మార్కెట్లో సరైన ధరలు లేకపోవడంతో పాటు తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల కూడా నష్టపోయే పరిస్థితిలో ఉన్న రైతన్నకు ప్రభుత్వం వెన్నుదన్ను చూపడం లేదనేది వాస్తవ పరిస్థితిగా ఉందని తెలిపారు. యువత భవితను చీకట్లోకి నెట్టిన ఘనత జగన్మోహన్ రెడ్డి దేనిని ,వైసిపి పాలనలో ప్రధాన బాధితులు యువతే నన్నారు. ఒక డీఎస్సీ కూడా నిర్వహించిన పాపాన పోలేదన్నారు. గత ప్రభుత్వంలో పరిశ్రమలు తెస్తే ఈ ప్రభుత్వంలో గంజాయి మాఫియాను జగన్మోహన్ రెడ్డి తెచ్చారని విమర్శించారు. గత ప్రభుత్వంలో ఉపాధ్యాయ ఉద్యోగాలు ఇస్తే జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చి వాలంటీర్ ఉద్యోగాలు, చికెన్, మటన్ మార్ట్ ఉద్యోగాలు ఇచ్చారని ఎద్దేవా చేశారు. ఈకార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు గన్నే సుబ్బనరసయ్య నాయుడు, పార్లమెంట్ కార్య నిర్వాహక కార్యదర్శి కోవూరు సుబ్రహ్మణ్యం నాయుడు, మండల పార్టీ ఉపాధ్యక్షులు సతీష్ రాజు, పార్లమెంట్ మైనార్టీ సెల్ నాయకులు మొండెం కరీముల్లా, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# తరణం దినపత్రిక ప్రభుత్వానికీ ప్రజల కు వారిదిగా నిలిచి ప్రజా అభిమానం పొందాలి

### వై సిపి అన్నమయ్యజిల్లా మైనారిటీ అధ్యక్షుడు
### బేపారి మహమ్మద్ ఖాన్



అన్నమయ్య జనవరి 8( తరణం బ్యూరో )తరణం దినపత్రిక సమాజం లో జరిగే నిజాలను నిర్భయంగా వెల్లడించి ప్రజలకు,ప్రభుత్వానికి వారిదిగా నిలిచి ప్రజాభిమానం పొందాలని మన్ననలు పొందాలని వై సిపి అన్నయ్య జిల్లా మైనార్టీ అధ్యక్షుడు బేపారి అహమ్మద్ ఖాన్ పేర్కొన్నారు. . తరణం దినపత్రిక 2024 నూతన సంవత్సర జంబో క్యాలెండర్ ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూసమాజంలో జరిగే విషయాలు నలుమూలల విస్తరించాలంటే వార్తాపత్రికలు సహాయపడతాయన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో కీలకపాత్రపోషించేది వార్తాపత్రిక లేనన్నారు.ఈ కార్యక్రమంలో తరణం దినపత్రిక అన్నయ్య జిల్లా బ్యూరో చమర్తి వెంకట రామరాజు, వైసిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించిన..

### మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి

నెల్లూరు జనవరి 8(తరణం బ్యూరో )భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తిని భావితరాలకు తెలియజేయడమే లక్ష్యంగా జన్ భాగీదారి పేరుతో రాష్ట్రవ్యాప్తంగా అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పొదలకూరులో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మంత్రి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. విజయవాడ నడిబొడ్డున రూ. 404 కోట్లతో నిర్మించిన 125 అడుగుల డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఈనెల 19న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆవిష్కరించనున్న నేపథ్యంలో రాష్ట్రమంతా పండగ వాతావరణం లో అంబేద్కర్ కు ఘన నివాళులర్పించేలా జన్ బాగీదారి పేరుతో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రధాన కూడళ్లలో ఉన్న అంబేద్కర్ విగ్రహాలను శుభ్రపరిచి పుష్పాలతో అలంకరించి ఘనంగా నివాళులు అర్పించనున్నట్లు చెప్పారు. అంబేద్కర్ స్ఫూర్తి భావితరాలకు తెలిసేలా అంబేద్కర్ జీవిత చరిత్ర పై విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీలు నిర్వహిస్తామన్నారు. అన్ని ప్రధాన నగరాల్లో రాజ్యాంగం- అంబేద్కరిజంపై ప్రత్యేకంగా ఫోటో ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. కళాకారులచే అంబేద్కర్ జీవిత చరిత్ర, దేశానికి చేసిన సేవలు పై ప్రదర్శనలు



ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అంబేద్కర్ లక్ష్య సాధన దిశగా అడుగులు వేస్తూ ఎస్సీ ఎస్టీ బీసీలకు 50శాతం పదవులు కేటాయించి, వారికి సముచిత గౌరవం కల్పించిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. సామాజిక సాధికారతకు పెద్దపీట వేస్తూ అనేక సంక్షేమ కార్యక్రమాలను సీఎం అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి తెనాలి నిర్మలమ్మ, ఎంపీడీవో నగేష్ కుమారి, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# పాఠశాలలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

ఒంటిమిట్ట జనవరి 8 తరణం విలేకరి ఒంటిమిట్ట మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో సోమవారం ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో పాఠశాలలకు హాజరయ్యారు. గొబ్బెమ్మ పాటలు పాడుతూ పాఠశాలలో పండగ వాతావరణాన్ని సృష్టింపజేశారు. భోగిమంటలు వేసి చలి కాల్చుకుంటూ సరదాగా గడిపారు. ఉపాధ్యాయులు ఆయా పాఠశాలలోని విద్యార్థులకు భోగిపండ్లు వేసి చల్లని దీవెనలు అందజేశారు. కోడిపుంజు బొమ్మలను తీసుకొని కోడిపుంజు పందాలను ఆడే విద్యార్థులలో సంబరాలను పెంపొందింపజేశారు. విద్యార్థులు సాంప్రదాయపద్ధంగా నూతన దుస్తులను ధరించి కోలాటం నృత్యాలను, గొబ్బెమ్మ పాటలు పాడుతూ ఆయా గ్రామాలలోని గ్రామస్తులను అలరింప చేశారు. ఆయా పాఠశాలల

ఉపాధ్యాయులు సంక్రాంతి పండుగ పర్వదినం విశిష్టతను విద్యార్థులకు వివరింప చేశారు. ప్రతి ఒక్కరూ సంతోషంగా సంక్రాంతి పండుగను జరుపుకోవాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాలలో ప్రాంగణాల్లో రంగవల్లులు ఏర్పాటు చేశారు. ఒకరిని మించి మరొకరు విద్యార్థులు ముగ్గులను వేసి చూపర్లను ఆకట్టుకున్నారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధాన కార్యక్రమాలను నిర్వహించారు. ఒంటిమిట్ట విద్యాశాఖ అధికారులు జి వెంకటసుబ్బయ్య, డి ప్రభాకర్ పాఠశాల ఉపాధ్యాయులకు, విద్యార్థినీ విద్యార్థులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. జనవరి 9వ తేదీ నుండి 18వ తేదీ వరకు




పాఠశాలలకు సెలవులు బదులు చేయడం జరిగిందని, ప్రతి ఒక్కరూ సంతోషంగా సంక్రాంతి పర్వదినాన్ని చేసుకోవాలని,ఉత్సాహంగా ఉల్లాసంగా సెలవులను గడిపి

ఉపాధ్యాయులు ఇచ్చిన ఇంటి పనులను చేసుకొని రావాలని సూచించారు. పాఠశాలలకు సెలవులు కావున పిల్లల బట్ట తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని, మీరు

ఉన్న ప్రాంతాల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, చలిమంటలు వేయనప్పుడు జాగ్రత్తలు వహించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు.

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VILLAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.